## భార్యను వేదించిన భర్తకు ఏడాది జైలు శిక్ష.. రూ.500 జరిమానా

**దుద్యాల్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:**
భార్యను వేదించిన భర్త కు ఒక సంవత్సరం పాటు జైలు శిక్ష, 500 రూపాయలు జరిమానా విదిస్తూ కోడంగల్ జుడీష్యల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీరామ్ తీర్పు వెల్లడించినారని మహిళా పోలీసు స్టేషన్ సిఐ బి.సరోజ తెలిపారు. వివరాలలోకి వెళితే తేదీ 2019 సంవ్సరం ఆగష్టు 10న లగచెర్ల గ్రామానికి చెందిన చౌదర్పల్లి సుజాత మహిళా పోలీసు స్టేషన్‌కు వచ్చి తన భర్త, అత్త మామలు అంతా కలిసి ఆమెను అదనపు వరకట్నం కోసం వేదిస్తున్నారని ఫిర్యాదు చేయగా, అప్పటి ఎస్ఐ జి.శ్రీకాంత్ కౌన్సె లింగ్ నిర్వహించిన పిదప కేసు నమోదు చేసి విచారణ జరిపి నేరస్తుల మీద చార్జ్ షీట్ ఫైల్ చేసి కోడంగల్ కోర్టులో సమర్పించారు. కోడంగల్ మెజిస్ట్రేట్ కేసు యొక్క పూర్వ పరాలు పరిశీలించిన పిదప నింధితునికి సంవత్సరం పాటు జైలు శిక్ష, 500 రూపాయలు జరిమానా విదిస్తూ తీర్పు వెల్లడించారు. ఇట్టి కేసులో నేరస్తునికి శిక్ష పడేవిదముగా పని చేసిన కోర్ట్ డ్యూటి ఆఫీసర్ సి. రామకృష్ణ ను మహిళా పోలీసు స్టేషన్ సిఐ బి.సరోజ అబినంధించారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్



వార్త

# రీజనల్ రింగ్ రోడ్ అలైన్మెంట్‌ను మార్చాలి

-ఆమనగల్లులో రైతుల ధర్నా, రాస్తారోకో

-మద్దతు పలికిన రైతు సంఘం



ఆమనగల్లులో ఆందోళన చేస్తున్న రైతులు

**ఆమనగల్లు, సెప్టెంబర్8, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించతలపెట్టిన రీజనల్ రింగ్ రోడ్ నిర్మాణంలో అలైన్‌మెంట్ మార్పుపై నిరసన వ్యక్తం చేస్తూ రైతులు ఆమనగల్లులో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన రహదారిపై బైఠాయించి వాహనాల రాకపోకలను అడ్డుకున్నారు. రైతులకు రాష్ట్ర రైతు సంఘం మద్దతుగా నిలిచింది. దీంతో రాజీవ్ చౌరస్తాలో ఉద్రుక్తత వాతావరణం నెలకొన్నది. వచ్చిపోయే వాహనాల రాకపోకలు నిలిచిపోవడంతో జాతీయ రహదారిపై వాహనాలు బారులు తీరాయి. ఆంధోళనలో రైతులు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. భూస్వాముల భూములను రక్షించ డానికి చేసిన అలైన్‌మెంట్ మార్పును వెంటనే పునరాలోచించుకోవాలని నినాదాలు చేశారు. ఈసం ధర్బంగా పోలీసులు సర్దిచెప్పే ప్రయత్నం చేయగా వారు ససేమిరా అంటూ రోడ్డుపైనే కూర్చున్నారు. దీంతో ఉద్రుక్తత వాతావరణం నెలకొన్నది. ధర్నాలో ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి మండ లాలో భూములు కోల్పోతున్న రైతులు పాల్గొన్నారు. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెసర కాయల జంగారెడ్డి ధర్నాలో పాల్గొని రైతుల తరపున మాట్లాడారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఆంధోళన చేపట్టి వినతిపత్రం అందజేశారు. ఈసంధర్భంగా జంగారెడ్డి మాట్లాడుతూ ట్రిబుల్‌ఆర్ నిర్మాణంలో భూస్వాములను రక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిన్న, సన్న కారు రైతులను నట్టేంటముంచుతుందన్నారు. అరకొర భూములు ఉన్న రైతులు ఉన్న భూములను కోల్పోతే జీవనాధారం ఎలా ఆయన ప్రశ్నించారు. ట్రిబుల్‌ఆర్ నిర్మాణంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనా ర్టీల భూములే అధికంగా నష్టపోతున్నారన్నారు. బడుగు, బలహీన వర్గాలపై ప్రభుత్వంకు చిత్తశుద్ధి ఉంటే తాజాగా విడుదల చేసిన అలైన్‌మెంట్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దుబ్బాక రామచందర్ పగడాల యాదయ్య మాట్లాడుతూ... వందల ఎకరాలు ఉన్న భూస్వాముల భూములను కాపాడడం కోసం పేద సన్న చిన్న కారు రైతుల భూములను రీజనల్ రింగ్ రోడ్డు పేరుతో ఆక్రమించుకోవడం దౌర్జన్యమని విమర్శించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దుబ్బాక రామచందర్, రైతు సంఘం జిల్లా నాయకులు పగడాల యాదయ్య, వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల అంజయ్య రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కాను గుల వెంకటయ్య, ప్రజాసంఘాల నాయకులు పిప్పళ్ళ శివశంకర్, గుమ్మడి కురుమయ్య, చెన్నంపల్లి మాజీ సర్పంచ్ పబ్బతి శ్రీను, ప్రజా సంఘాల నాయకులు పరమేష్, శివగల రమేష్, దుబ్బ చెన్నయ్య, లక్ష్మయ్య, కృష్ణయ్య, భూ నిర్వాసితులు తిరుపతి, రాజు, కృష్ణ, లక్ష్మయ్య, జ్యోతి, రాఘవేందర్, జంగమ్మ, బలరాం, రాకేష్, శంకర్, రవీందర్, చెన్నయ్య, యాదమ్మ, వెంకటయ్య పాల్గొన్నారు.

# రేవంత్ పెంచరు...కెసిఆర్ అడగరు

## -ఫించన్‌ల పెంపుపై కలెక్టర్ కార్యాలయం వద్ద మందకృష్ణ మాదిగ ధర్నా



కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న మంద కృష్ణమాదిగ

**రంగారెడ్డి అర్బన్,సెపెంబర్8,ప్రభాతవార్త:-**
రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి వృద్దులకు, వికలాంగు లకు ఫించన్ పెంచరు,ప్రతిపక్షనేత కల్వకుంట్ల చంద్రశేకర్‌రావు అసెంబ్లీకి పోరు ఫించన్ పెంపు గూరించి అడుగరు అని ఎంఆర్‌పి యస్ వ్యవస్థాప అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. సోమవారం రంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు విహెచ్‌పిఎస్ అధ్యర్వంలో నిర్వహించిన ధర్న కార్యక్రమంనికి ఆయన ముఖ్య అధితిగా హాజరైయారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఎన్నికల హామి ప్రకారం వికలాంగుల పెన్షన్ 6000/, ఇతర ఆసరా పెన్షన్లు 4000/, తీవ్ర వైకల్యం గల వికలాంగులకు 15000/లు వెంటనే ఇవ్వాలి హామీ ఇచ్చిన తేది నుండి బకాయిలతో సహా చెల్లించాలని డిమాండ్ చేశారు.ఎఐసిసి ఎన్నికల హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్ ప్రకటిస్తూ చట్ట సవరణ ఆర్డినెన్స్ ఆదేశాలు జారీ చేయాలంన్నారు.ఎన్నికల హామీ ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖలలో మరియు సంస్థలలో చట్ట ప్రకారం క్యాడర్ స్ట్రేంత్ ప్రకారం 4 శాతం ఉద్యోగాల బర్తి చేయా లి. వికలాంగుల రోస్టర్ సంఖ్యను 10లోపు సవరించాలి. ఎస్.ఆర్. డి. జిఓ ను తక్షణమే ఇవ్వాలన్నారు.ట్రైస్ కోడ్ ఉద్యోగాలలో శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు, క్యారీ పార్వాడ్ చేసి ఉద్యోగాలను బర్తిచేయాలన్నారు.ఎన్నికల హామి ప్రకారం విక లాంగుల హక్కుల చట్టం 2016 సమర్ధవంతంగా అమలుకై వెంట నే స్వతంత్ర కమిషన్, రాష్ట్ర సలహా సంఘం, జిల్లా కమిటీలు వెంటనే నియమించాలన్నారు.ఎన్నికల హామీ ప్రకారం అన్ని రకాల ఆర్టిసి బస్సులలో ఉచిత రవాణ సౌకర్యం కల్పించాలి.ప్రతి జిల్లాలో తీవ్ర వైకల్య వ్యక్తులకు పునరావాస సదనాలు ఏర్పాటు చేయాలి. అదేవిధంగా యాదగిరి గుట్ట దేవస్థానం ఆధ్వర్యంలో తిరుపతి మాదిరిగా వికలాంగులకు ప్రత్యేకంగా ఆసుపత్రి, శిక్షణా, ఉత్పత్తి పునరావాస సదనాలు ఏర్పాటు చేయాలి.ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న వికలాంగుల స్వయం సహాయక సంఘాలను అన్ని జిల్లాలలో ఏర్పాటు చేసి పాత సంఘాలను బలోపేతం చేయాలి మరియు మనోవికాస కేంద్రాలను ప్రతి మండలంలో ఏర్పాటు చేసి సిబ్బందికి హెస్‌ఆర్ పాలసీ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగుల చట్టం సెక్షన్ 92 ప్రకారం వికలాంగులకు పోలీసు, న్యాయ, ఇతర సంబంధిత శాఖలనుండి ప్రత్యేక రక్షణ సదుపాయా లు ఎస్సీ, ఎస్టీల మాదిరిగా వికలాంగులకు వర్తింపచేయాలన్నారు. ప్రతి వికలాంగునికి యాభైలక్షల విలువ గల ఆరోగ్య భద్రత భీమా కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఉన్న వికలాంగులైన అంగన్వాడి టీచర్లు, ఆయాలకు వికలాంగుల పెన్షన్ వర్తింప చేయా లి లేదా ప్రభుత్వ ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలి. ప్రమోషన్లలో రిజర్వే షన్ కల్పించాలి డిమాండ్ చేశారు.అనంతరం కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జంగయ్య, నాగార్జున,వెంకటేశ్,వై.జంగయ్య,యాదగిరిమాదిగ పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా స్థానిక సమస్యలపై సిపిఐ ధర్నాలు



జిల్లాలోని మున్సిపల్ కార్యాలయం వద్ద సిపిఐ ధర్నాలో పాల్గొన్న జిల్లా సిపిఐ కార్యదర్శి ఉమామహేశ్,పలువురు నాయకుల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 8, ప్రభాతవార్త**
స్థానిక సమస్యలపై సిపిఐ నాయకులు జిల్లాలోని వివిధ మున్సిపాల్టీల వద్ద ధర్నాలు నిర్వహించారు. సోమవారం మేడ్చల్ జిల్లాలోని వివిధ మున్సిపాల్టీల వద్ద జిల్లా వ్యాప్తంగ జిల్లా కమిటీ పిలుపు మేరకు సిపిఐ నాయకులు పాల్గొని ధర్నాలు చేసి ఆ తరువాత మున్సిపల్ కమిషనర్లకు వినతిపత్రాలను అందజేశా రు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో జరిగిన ఈ ధర్నా కార్యక్రమాల్లో పలుచోట్ల సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు విఎస్ బోసు, జిల్లా సిపిఐ కార్యదర్శి ఉమామహేశ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సిపిఐ కార్యదర్శి ఉమామహేశ్ మాట్లాడుతూ స్థానిక సమస్యలను పరిష్కరించాలని, ఇటీవల కురిసిన వర్షాలతో రోడ్లు దెబ్బతిన్నందున వాటిని మరమ్మతులు చేయాలని, గుంతలను పూడ్చాలని నాలాల పక్కన ఖాళీగ ఉన్న సొరికలను పూడ్చాలని, పాడైయిపోయిన వీధి దీపాలను బాగుచేయాలని అధికారులను డిమాండ్ చేశారు. లేదంటే త్వరలో నిరహారదీక్షలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు. జిల్లాలోని గాజుల రామారం, కూకట్‌పల్లి, బాచుపల్లి, అల్వాల్, మల్కాజ్‌గిరి, కాప్రా, ఈసిఐఎల్, మేడిపల్లి, ఘట్‌కేసర్, తూంకుంట మున్సిపల్ కార్యాలయాల వద్ద సిపిఐ నాయకులు ధర్నా చేసి కమిషనర్లకు వినతిపత్రాలు అందించినట్లు, ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ నాయకులకు జిల్లా కార్యదర్శి ఉమామహేశ్ దన్యవాదాలు తెలియజేశారు.

## మేడ్చల్ రెవెన్యూ, రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు నూతన భవనాలు నిర్మించాలి

### బిజెపి నాయకుల డిమాండ్



కలెక్టర్ కార్యాలయంలో ప్రజా దర్బార్‌లో వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

**మేడ్చల్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త ః**
మేడ్చల్ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరు తూ మేడ్చల్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షురాలు శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు ప్రజా దర్బార్‌లో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించా రు. మేడ్చల్‌లోని రెవెన్యూ, రిజిస్ట్రేషన్ కార్యాలయాలు పాత, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో కార్యకలాపాలు కొనసాగుతుండటంతో అధికారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని శైలజా హరినాథ్ ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా రెవెన్యూ కార్యాలయం వెనుక భాగం కూలిపోయిందని, ఇది ప్రజల ప్రాణ భద్రతకు ప్రమాదంగా మా రిందని ఆమె వివరించారు. అద్దె భవనంలో పనిచేస్తున్న రిజిస్ట్రేషన్ కార్యాల యం కారణంగా స్థలాభావం, పార్కింగ్ సమస్యలు, ట్రాఫిక్ సమస్యలు పెరిగిపోతున్నాయని ఆమె పేర్కొన్నారు. ఈ సమస్యల నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. తాత్కాలిక చర్యగా ఖాళీగా ఉన్న మండల పరిషత్, జిల్లా పరిషత్ కార్యాలయాలను రెవెన్యూ, రిజిస్ట్రేషన్ కార్యాలయాలుగా వినియోగించుకోవాలని ఆమె కోరారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ప్రజలకు అన్ని ప్రభుత్వ సేవలు ఒకేచోట అందే విధంగా ఆధునిక సదుపాయాలతో కూడిన సమీకృత కార్యాలయ భవ నాన్ని మేడ్చల్ పట్టణంలో నిర్మించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. దీని వల్ల ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు తగ్గడమే కాకుండా పట్టణానికి తగిన మౌలిక సదుపాయాలు కూడా లభిస్తాయని శైలజ హరినాథ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, పార్టీ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి జాకెట ప్రేమ దాస్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు అర్జున్ బాబు జిల్లా నాయకుడు శ్రీకాంత్, యువ నాయకుడు గౌలి కార్ మహేష్ ఎల్లంపేట మున్సిపల్ మహిళా అధ్యక్షురాలు పుష్పలత పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యత



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో.**
**రంగారెడ్డి అర్బన్,సెపెంబర్ 8,ప్రభాతవార్త:** ప్రజావాణి ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (64) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి,నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్క రించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూపరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ- 42, ఇతర శాఖలు - 22, మొత్తం 64 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**వికారాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో...**
**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్8, ప్రభాతవార్త ః** ప్రజావాణి కార్యక్ర మానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదుల ం సత్వరమే పరిష్కరించాలని జిల్లాఅదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వ హించిన ప్రజావాణి కార్యక్రమానికి 83 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు వారి సమస్యలు అదనపు కలెక్టర్ తో పాటు ట్రైనీ కలెక్టర్ హార్స్ చౌదరి, డీఆర్‌ఓ మంగ్లీ లాల్, ఆర్డీఓ వాసు చంద్ర లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.పెన్షన్, వ్యవసాయం, గృహనిర్మాణ శాఖ, భూ సమస్యలు వచ్చాయని, అట్టి ఫిర్యాదులు పెండిం గ్‌లో ఉంచ కుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలు సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. మండల స్పెషల్ అధికారులు గ్రామాలలో శానిటేషన్ పై దృష్టి సారించాలని, తప్పని సరిగా మండలాలో స్కూల్స్,రేసిడేన్సీయల్స్‌లో విద్యార్థులకు పెట్టె మధ్యాహ్నా బోజనాలు పరిశీలించాలని, డెంగ్యూ,మలేరియా జ్వరాలు రాకుండా చుసు కోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అధికారులు అందరు సమయ పాలన పాటించాలని, ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్ర మానికి జిల్లా అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని, అత్యవసర ప నులపై వెళ్ళే అధికారులు ముందుగా అనుమతి తీసుకోవాలని, అధికారి అనుమతి తీసుకుంటే ద్వితీయ స్థాయి అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి తప్పక హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో ధరఖాస్తులను స్వీకరించి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మనుచౌదరి,పాల్గొన్న అదనపు కలెక్టర్లు, డిఆర్‌ఓ తదితరుల దృశ్యం

**మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో..**
**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పెండింగ్‌లో పెట్టవద్దని, వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్క రించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. దీనిలో జిల్లా వ్యాప్తంగ ప్రజల నుంచి 86ఆర్జీలు అందినట్లు తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజ యేందర్‌రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియలతో కలిసి కలెక్టర్ ధరఖాస్తులను స్వీకరిం చారు. ఈ సందర్భంగ కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ ప్రజా సమస్యల ను పరిష్కరించటానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఆర్జీలపై అధికారులు పరిశీ లించి పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలకు ప్రజావాణి నిర్వాహణపై నమ్మకం కల్గించే విధంగ అధికారులు బాధ్యత వహించాల న్నారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాల న్నారు. వాటిని పెండింగ్‌లో పెట్టకుండా ఎలాంటి జాప్యం లేకుండా దృష్టి సారించాలని ఆయన సూచించారు. అధికారులు అవసరమైతే క్షేత్రస్థాయి పర్యటన చేసి పరిశీలించి పరిష్కరించటానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించటేమ ప్రజావాణి ఉద్దేశ్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ ప్రజావాణిలో ఎక్కువగా ఇందిరమ్మ ఇండ్లు, రెవెన్యూ, వైద్య, ఆరోగ్యశాఖ, విద్యా,ఫౌరసరఫరాలు, పలు శాఖలకు సంబంధించిన ధరఖా స్తులు ప్రజల నుంచి అందినట్లు తెలిపారు. ఈ ప్రజావాణిలో వారితో పాటు జిల్లాకు చెందిన వివిధశాఖల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థ సమూల మార్పు కోసం అధ్యయనం

### -విద్యాశాఖ కమిషన్ చైర్మన్ అకునూరి మురళి

**వికారాబాద్, సెప్టెంబర్8, ప్రభాతవార్త ః**
విద్యా వ్యవస్థ ను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు సమూల మా ర్పుల కోసం అధ్యయనం చేయడం జరుగుతుందని విద్యా శాఖ కమిషన్ చైర్మన్ ఆకు నూరి మురళి అన్నారు. సోమవా రం రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకు నూరి మురళి వికారా బాద్ లోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, డైట్ కళాశాలలను కమిషన్ సభ్యులు పిఎల్.విశ్వేశ్వరరావు, డాక్టర్ చారుకొండ వెంకటేష్, జ్యోత్స్న శివారెడ్డి లతో కలసి ఆకస్మికంగా తనిఖీ చేసి మౌలిక సదుపాయాలు, బోధన సిబ్బంది, విద్యార్థుల సంఖ్య పై ఆరా తీశారు. ఈ సంద ర్భంగా కమిషన్ చైర్మన్ ఆకు నూరి మురళి మాట్లాడుతూ, ప్రభుత్వ కళాశాలలోని మౌలిక వసతులు, చేపట్టాల్సిన ప నులపై ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అందజేస్తామ న్నారు. ప్రభుత్వ కళాశాలలోని మౌలిక సదుపాయాలు, బోధన సిబ్బంది తదితర అంశాలు అధ్యయనం చేసేందుకు జిల్లా కమిషన్ సభ్యులతో కలిసి వచ్చామన్నారు. అధ్యాప కుల,విద్యార్థుల సమస్యలు తెలుసుకొని ప్రభుత్వానికి నివేదిక సమర్పించ నున్నట్లు ఆయన తెలిపారు. గెస్ట్ ఫ్యాకల్టీ సమస్యలు కూడా తమ దృష్టికి వచ్చాయని అధ్యా పకుల సమస్యలు కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని కమిషన్ చైర్మన్ తెలి పారు.ఈ సందర్భంగా ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్) విద్యార్థులు తమకు ఇంగ్లీషు, ఉర్దూ పాఠ్యపుస్తకాలు అందుబాటు లేవని, వసతి గృహ సదుపాయాలు కల్పించాలని కమిషన్ దృష్టికి తీసుకు వచ్చారు. దీనిపై కమిషన్ చైర్మన్ సా నుకూలంగా స్పంది స్తూ పాఠ్యపుస్తకాల సమకూర్చేందుకు చర్యలు తీసుకుం టానన్నారు. డైట్ ఆవరణలో ఉన్న వసతి గృహంలో అన్ని



విద్యార్థులతో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న విద్యాశాఖ కమీషన్ చైర్మన్ అకునూరి మురళి

మరమ్మత్తు పనులు చేపట్టి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ను నిర్వహించేందుకు సిద్ధం చేయాలని అధికారులకు సూచిం చారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాస నసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌ను విద్యా కమిషన్ చైర్మన్, సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పాఠశాల స్థాయి నుండి డిగ్రీ కళాశాల వరకు చేపట్టాల్సిన విద్యాబో ధన విధానం, చేప ట్టాల్సిన విధి విధానాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా స్పీకర్ విద్యా కమిషన్ చైర్మన్, సభ్యులను శాలువాలతో సత్కరించారు.ఆయన వెంట జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష చౌదరి, ఇంటర్మీ డియట్ నోడల్ అధికారి శంకర్ నాయక్, డీఈఓ రేణుకా దేవి, ప్రిన్సిపాల్‌లు గీతా లక్ష్మీ పట్నాయక్, రామాచారిలు పాల్గొన్నారు.

## వీరనారి ఐలమ్మ మహిళా లోకానికి స్ఫూర్తి..

### -షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### -పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, బిజెపి నేత ఆచారి

**కడ్తాల్,సెప్టెంబర్08, ప్రభాతవార్త:-**
దేశంలో కొందరు మహ నీయులు స్వతంత్ర పోరాటం కోసం రంగంలోకి దిగితే, కొందరు సామాజిక న్యాయం కోసం పోరాటం చేశారని, అ లాంటి వారిలో వీరనారి ఐల మ్మ కూడా ఒకరిని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని రావిచేడు గ్రామంలో చాకలి



విగ్రహాని అవిష్కరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఐలమ్మ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చాక అసమా నతలు లేని ప్రపంచాన్ని సృష్టించేందుకు మహాత్మా గాంధీ కన్నకలలను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిజం చేశారని గుర్తు చేశారు. ఇలాం టి మహానుభావులను నిత్యం తలుచుకొని వారిని పూజించాలని అన్నారు. చాకలి ఐలమ్మ త్యాగాలు మరు వలేనివని, బడుగు వర్గాల ఉన్నతికి ఆమె ఎంతో కృషి చేశారని ప్రశంసిం చారు. సేవా తత్పరతకు, త్యాగ నిరతికి కులాలు, మతాలతో సంబంధం ఉండదని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. తనను ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లా డుతూ ఆనాటి చాకలి ఐలమ్మ కాలం నుంచి నేటిదాకా దేశం కోసం నడు ము కట్టిన మహిళా మండలి ఎందరో ఉన్నారని అన్నారు. చట్టసభలలో 33 శాతంమహిళా రిజర్వేషన్ అమలు తేవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన డిమాండ్ చేశారు. వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యేగా కష్టపడి పని చేస్తున్నారని, ఏ అవసరం ఉన్న నేరుగా ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి మాట్లాడి అభివృద్ధి వైపు అడుగులు వేస్తారని అన్నారు. బిజెపి నేత ఆచారి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల విషయంలోనైనా, ఇతర ఏ సంక్షేమ పథకాలలోనైనా బీసీలకు జనాభా దామాషా ప్రకారం న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, స్థానిక ఎమ్మెల్యే ఎందుకోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి పోరాటం లోనూ బీసీల పాత్ర ఉందని, కానీ ప్రతి చోటా బీసీలు వెనుకబడి ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల భవిష్యత్తు కోసం నిరంతర పోరాటం చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

## బలహీనవర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్: బాల్‌రాజ్

**ఘట్‌కేసర్, సెప్టెంబరు8, ప్రభాతవార్త:** బడుగు, బలహీనవర్గాలకు ఎంతగానో కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని బీసీ సంక్షేమ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు-సహకార సంఘం డైరక్టర్ గోపు బాల్‌రాజ్‌యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలో ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 230వ వారం నిత్యపూలమాళ కార్యక్రమం నిర్వహించారు. పీబీఐ మేడ్చల్ జిల్లా సమన్వయకర్త ఎం.అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో గోపు బాల్‌రాజ్ విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. అనంతరం టీచర్స్ డే సందర్భంగా చదువుల తల్లి సావిత్రిబాయి పూలే చిత్రటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించగా అరుణ్‌కుమార్ ఆమె జీవితచరిత్రను తెలియజేశారు. అనంతరం భారత రాజ్యాంగ పీఠికపై అందరూ ప్రమాణం చేశారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మేకల దాసు, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులఉు మెడబోయిన సంజీవ, నాయకులు పరమేశ్, సదానంద్, శ్రీనివాస్, నర్సింగ్‌రావు, రాందాసు, రవి, అంజయ్య, శ్రీరామ్, కృష్ణంరాజు, విష్ణు, ప్రవీణ్, అఖిల్, లలిత తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** మద్యానికి బానిసై ఉరివేసుకొని ఓయువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.



ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్ వంజరివాడకు చెందిన ఆముద సంతోష్ అలియాస్ సాగర్ (25) సోమవారం తెల్లవారుజామున ఇంట్లో చీరతో ఫ్యాన్‌హుక్‌కుఉరివేసుకొని వేలాడుతుండగా పక్కింటి ఆముద బాల మణిగమనించిఇంట్లో వాళ్లకు తెలియజేయగా వెంటనే కిందకు దించి చూసేసరికి అప్పటికే మృతిచెందాడు. మృతుడు సంతోష్ గత కొంత కాలంగా మద్యానికి బానిసై ఇంట్లోనే ఉంటూ ఏలాంటి పనిచేయకపోవడంతో తన జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతుని తల్లి ఆముద రోజా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరపుతున్నామని ఘట్‌కేసర్ ఎస్ఐ బి.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

## స్వయం ఉపాధితో ఎదిగి అందరికి ఆదర్శంగా నిలవాలి

**కేశంపేట సెప్టెంబరు 8 ప్రభాతవార్త**
ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో యువత ప్రభుత్వ ఉద్యోగాలకై ఎదురు చూడకుండా స్వయం ఉపాధి ఏర్పరచుకొని తను బ్రతుకుతూ పదిమందికి ఉపాధి కల్పించే విధంగా ఎదగాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం కేశంపేట మండల మండల కేంద్రంలో ఎండి జాంగిర్ ఎస్సార్ ఫార్మసీ ద్వారా నూతన ఫార్మసీ ని ఏర్పాటు చేశారు. దీని ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా షాద్ నగర్ వీర్లపల్లి శంకర్ హాజరై ఫార్మసీ సెంటర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కేశంపేట మండల అధ్యక్షుడు గూడ వీరేశం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీస కరుణాకర్ రెడ్డి, కేశంపేట మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సురేష్ రెడ్డి, ఎండి అమీర్, రమేష్ శ్రీకాంత్ రెడ్డి, భీమయ్య, లయక్, రజాక్ తాహెర్ జంగయ్య, రాహుఫ్ షబ్బీర్, గౌస్, నబి, శివ తదితరులు పాల్గొన్నారు.

## గోర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక
### -అధ్యక్షులుగా మోతిలాల్‌నాయక్



ఘట్‌కేసర్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ గోర్ వెల్ఫేర్ నూతన కమిటీ (2025-2027) ని ఎన్నుకున్నారు. ఎన్ఎఫ్‌సీనగర్‌లో జరిగిన సమావేశంలో సభ్యులు హాజరై నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. సమావేశానికి అతిథులుగా విచ్చేసిన జిహెచ్‌ఎంసీ అదనపు డైరక్టర్ బానోత్ వెంకన్ననాయక్, డాక్టర్ రవినాథ్‌నాయక్, బోడుప్పల్ మాజీ కార్పొరేటర్ భుక్య సుమన్‌నాయక్, బిజెపి గిరిజనమోర్చ జాతీయ కార్యవర్గసభ్యులు నానావత్ బిక్కునాథ్‌నాయక్‌లు పాల్గొని సభ్యులతో చర్చించి కమిటీని వేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ గోర్ వెల్ఫేర్ అసోసియేషన్‌అధ్యక్షులుగామాలోత్ మోతిలాల్‌నాయక్, ప్రధానకార్యదర్శిగా జి.కిరణ్‌నాయక్, కోశాధికారిగా డాక్టర్ ఆర్.పురుషోత్తమ్‌నాయక్‌లను ఎంపిక చేశారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని శాలువాలతో సన్మానించారు. గోర్ సమాజ శ్రేయస్సుకు, సమగ్ర అభివృద్ధిని అందించేందుకు అహర్నిషలు కృషి చేస్తామని గోర్ సమాజానికి అండగా నిలిచిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. గోర్ సమాజ అభివృద్ధికి కార్యాచరణ, విద్య, ఉపాధి అవకాశాల ప్రోత్సాహం, సాంస్కృతిక, సాంప్రదాయాల సంరక్షణ, సేవా కార్యక్రమాల ద్వారా ప్రతిఒక్కరికి తోడ్పాటు, యువతలో ఐక్యమత్యం, సామాజిక చైతన్యం పెంపొందించడమే లక్ష్యాలుగా గోర్ అసోసియేషన్ పనిచేస్తుందని అధ్యక్షులు మోతిలాల్‌నాయక్ పేర్కొన్నారు.

## 38 మంది యువకులు రక్తదానం

ఘట్‌కేసర్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త: యువకులు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్ బస్తీదవాఖానా ఆవరణలో నిర్వహించిన రక్తదాన శిభిరాన్ని సందర్శించారు. శ్రీవిఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేశ్ ఉత్సవాలను నిర్వహిస్తూ ఆదివారం రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా యూత్ సభ్యులు 38 మంది రక్తదానం చేయగా నారాయణగూడ రక్తనిధి ప్రతినిధులు దాతల నుంచి రక్తాన్ని సేకరించారు. ఈకార్యక్రమంలో వైద్యులు శశిధర్, మాధవి, వైష్ణవి, సంతోష్, రవికుమార్, రవి, బిజెపి మున్సిపల్ ఉపాధ్యక్షులు పడిగెం వీరేశం, రక్తదాత సూర్యనారాయణరావు, యూత్ సభ్యులు సాయిరామ్, పవన్, రవికుమార్, భరత్‌కుమార్, శివ, అఖిల్, చంద్రశేఖర్, మధు, సాయియాదవ్, రాకేశ్ తదితర్లులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాలో అభ్యంతరాలు తెలియజేయాలి

షాబాద్, సెప్టెంబరు8, ప్రభాతవార్త: ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు తప్పులు లేని జాబితాను రూపొందించేందుకు రాజకీయ పార్టీలు సహకారం అందించాలని ఎంపిడివో అపర్ణ అన్నారు. గ్రామ పంచాయితీల వారిగా ఎల్కక్టికల్ రోల్ విడుదల చేసిన నేపథ్యంలో సోమవారం మండల కేంద్రంలోని ఎంపిది. ఏ కార్యాలయంలో మండల స్థాయిల్లో రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 15 ఎంపిటీసీ స్థానాలకు ఓటర నా వార్డుల వివరాలు, పోలింగ్ కేంద్రాల వివరాలు ప్రకటించడం జరిగింది. వాటిని కుణంగా పరిశీలించి జాబితాలో కానీ వారల చేను. కాని కాం ఖీద్రాల విషయంలో ఏమైన అభ్యంతరాలు ఉంటే సవరణ చేస్తామని చెట్టుంబం మీక చోట ఒక వార్డులో ఓటరు ఉంచాలని ఆయా రాజకీయ నాయకులు కోరారు. ఈ కారి మంలో ఆయా పార్టీల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు

# ఓటరు తుది జాబిత విడుదల చేస్తాం-అదనపు కలెక్టర్ శ్రీనివాస్

**రంగారెడ్డి అర్బన్, సెప్టెంబరు8, ప్రభాతవార్త:-**
రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల తుది ఓటరు జాబితాను ఈ నెల 10న వెలువరించడం జరుగుతుందని ఇంచార్జ్ జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కె. శ్రీనివాస్ తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఇంచార్జ్ జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కె. శ్రీనివాస్ అధ్యక్షతన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఇప్పటికే ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయడం జరిగిందని అన్నారు. ముసాయిదా జాబితా, పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు చేర్పులు జరిపిన మీదట సెప్టెంబర్ 10వ తుది జాబితా వెలువరిస్తామని సూచించారు. మండల స్థాయిలో నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కూడా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరడం జరిగిందన్నారు. తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, డిప్యూటీ సీ.ఈ.ఓ రంగరావు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి ఎన్. మహేష్, ఆవుల యాదయ్య, కె.రాజ్ కుమార్, బిఆర్ఎస్ నుండి వనం శ్రీనివాస్, బిజెపి నుండి కె.అనంతయ్య గౌడ్, అంబాజీ శ్రీనివాస్, సిపిఐ(యం) నుండి పగడాల యాదయ్య, సిపిఐ నుండి పాలమాకుల జంగయ్య, పానుగంటి పర్వతాలు, టిడిపి నుండి జె. రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ఫోటోరైటప్:-రాజకీయా నాయకులతో మాట్లాడుతూన్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్



కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు, ఏఎన్ఎంలు

## సమస్యలు పరిష్కరించాలంటూ ఎఎన్ఎంల ఆందోళన

**సంగారెడ్డి మున్సిపాలిటీ, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** ఎఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏఐటియుసి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమ వారం సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఏఐటియుసి జిల్లా లోని ఏఎన్ఎంలు, కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఏఐటియుసి జిల్లా నాయకురాలు బి. శ్యామల, అధ్యక్షులు ఎంఏ రహమాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వెంకట రాజం మాట్లాడారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోయిన్ ప్రసాద్ శారదా రోసి మేఘన సునీత పుష్పలత స్వప్న శ్రీలత మీనా తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బకాయిలు తక్షణ విడుదల చేయాలి



ధర్నా నిర్వహిస్తున్న పిడిఎసనయు నాయకులు

**సంగారెడ్డి మున్సిపాలిటీ సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** బెస్ట్ అవైలబుల్ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 200 కోట్ల రూపాయలు బెస్ట్ అవైలబుల్ బిల్లులు విడుదల చేయాలని కోరుతూ సోమవారం పీడీఎస్‌యు ఆధ్వర్యంలో ఐటిఐ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు అందజేశారు కార్యక్రమం లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) జిల్లా అధ్యక్షులు ఎం సురేష్ జిల్లా ఉపాధ్యక్షులు సందీప్ .జిల్లా నాయకులు శ్రీకాంత్. ఎండి ఇస్మాయిల్. డివిజన్ నాయకులు దినేష్ కార్తీక్. అనిల్. సుమాశ్రి .అక్షయ. వర్షిత. ప్రవల్లిక. తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు మరమ్మత్తులు చేసిన గిరిజన నేతలు

జిల్లేడు చౌదరిగూడెం, సెప్టెంబరు ,8, ప్రభాతవార్త: జిల్లెడు చౌదరిగూడ మండల పరిధిలోని దేవులతాండ, వాచ్చతండ, సుభ్యతండా, హెంలా తండా, లోక్య తండా లకు వెళ్లాడానికి ఉన్న మట్టి రోడ్డు పూర్తి అధ్వానంగా మారడంతో విద్యార్థులు గ్రామస్తులు మండల కేంద్రానికి వెళ్లి రావడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న గిరిజన నాయకులు స్వంత ఖర్చులతో రోడ్డుకు మరమ్మతులు చేశ్రారు. ఆయా తాండాలకు చెందిన గిరిజనులందరూ 50వేల రూపాయలను చందాలుగా వేసుకొని కిలోమీటర్ మట్టి రోడ్డును సరి చేసుకున్నట్లు తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తి అధ్వానంగా మారిన రోడ్డు వల్లన ఇబ్బందులు కావడంతో తాము సొంతంగా డబ్బులు వేసుకొని మట్టి రోడ్డు వేసినట్లు తెలిపారు. చెందాలు వేసుకున్న వారిలో రమేష్ నాయక్, వినోద్ నాయక్, కావలి రాజు, రవీందర్ నాయక్, శ్రీను నాయక్, కిషన్ నాయక్, రాజు నాయక్, పాండు నాయక్, వెంకట్ నాయక్, శ్రీను నాయక్, రవి నాయక్, సంతోష్ నాయక్, శివ నాయక్, పోమ్య నాయక్, లాలూ నాయక్, విట్టల్ నాయక్, గణేష్ నాయక్, చందర్ నాయక్, లక్ష్మణ్ నాయక్, రామచందర్ నాయక్, సంతోష్ నాయక్, గోపాల్ నాయక్, తండవాసులు ఉన్నారు.

## పంచాయతీ కార్మికులకు దుస్తుల పంపిణీ

**పెద్దశంకరంపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** లైన్స్ క్లబ్ ఆఫ్ నారాయణఖేడ్ ఆధ్వర్యంలో పెద్ద శంకరంపేట గ్రామపంచాయతీ కార్మికులకు నారాయణఖేడ్ లైన్స్ క్లబ్ వ్యవస్థాపకులు స్వర్గీయ చోల్కర్ వెంకట్రావు గారి స్మారకార్థం వారి మనవడు అరవింద్ చౌల్కర్ సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్మికులకు దుస్తులను అందజేశారు.. దసరా పండుగ పురస్కరించుకొని పంచాయతీ కార్మికులందరికీ దుస్తులను పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్. ఎంపీ ఓ జాకీర్ హుస్సేన్.. ఈవో వెంకట రాములు.. లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ రాజకుమార్.. లైన్స్ క్లబ్ అధ్యక్షులు సాయి సంగమేశ్వర్.. సీనియర్ సభ్యులు వెంకట్రావు స్థానిక సభ్యులు ప్రభాకర్ అరవింద్, పెంటయ్య, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

## యూరియా కొరత తీర్చకుంటే మంత్రులను, ఎమ్మెల్యేలను అడ్డుకుంటాం : బిఆర్ఎస్

**చిన్నకోడూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** యూరియా కొరత తీర్చకుంటే మంత్రులను, ఎమ్మెల్యేలను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కామిని శ్రీనివాస్ అన్నారు. చిన్నకోడూరులో సోమవారం మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఇట్టబోయిన శ్రీనివాస్, కాల్వ ఎల్లయ్య, ములకల కనకరాజు, భూంరెడ్డి, కొండం రవీందర్‌రెడ్డి, జంగిటి శ్రీనివాస్, పానుగంటి రమేష్‌లతో కలిసి మాట్లాడారు. రైతులు యూరియా కోసం రెండు నెలల నుంచి తీవ్ర ఇబ్బందులు పడుతున్న కాంగ్రెస్ సర్కారు పట్టించుకున్న పాపానపోవడం లేదన్నారు. యూరియా కొరత తీర్చాలని వినతి పత్రాలు అందజేసిన ఆందోళనలు నిర్వహించిన ప్రభుత్వంలో కనీస చలనం లేదన్నారు. యూరియా కోసం క్యూలైన్‌లో నిలబడి రైతులు మృతి చెందిన సంఘటనలు రాష్ట్రంలో నెలకొన్నాయన్నారు. వరి పంట పొట్టకు వచ్చి యూరియా లభించకపోవడంతో తీవ్ర నష్టం జరిగే పరిస్థితులు నెల కొన్నాయన్నారు. రాష్ట్ర మంత్రులు మాత్రం యూరియా కొరత లేదని ప్రగల్బాలు పలుకుతున్నారే తప్ప రైతుల యూరియా సమస్య మాత్రం తీర్చడం లేదన్నారు. బిఆర్ఎస్ హయాంలోని 10 యేండ్లలో ఎనాడు యూరియా కొరత రాలేదన్నారు. బిఆర్ఎస్ పాలనలో రైతులను కెసిఆర్, హరీష్‌రావులు కడుపులో పెట్టుకుని చూసుకున్నారని గుర్తు చేశారు. రైతులకు సకాలంలో సరిపడా యూరియా సరఫరా చేయకుంటే సమయం వచ్చినప్పుడు రైతులే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో పార్టీ నాయకులు గుజ్జ రాజు, మన్నె అనంద్, గొల్లపల్లి రాజశేఖర్‌రెడినడ, ఎలుక అనిల్, చెట్టుపల్లి భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి మార్గదర్శకులు ఉపాధ్యాయులు కౌన్సిలర్ శోభరాఘురామ్

**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** విద్యార్థుల బంగారు భవిష్యత్ నిర్మాణంలో ఉపాధ్యాయుల కృషి అపారమని కౌన్సిలర్ కాటం శోభ రాఘురామ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని 42వ వార్డులో గురుపూజోత్సవం సందర్భంగా స్పైస్ వరల్డ్ స్కూల్‌లో ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించి సర్టిఫికెట్లు అందజేసి ఆమె మాట్లాడారు. ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకలని..ప్రతి విద్యార్థిని ఉత్తమ పౌరుడిగా తీర్చిదిద్దాలన్నారు. అనంతరం విద్యార్థులు గురువులకు కృతజ్ఞత తెలుపుతూ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో అకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు మట్టి, ఇసుకకు ఆటంకాలు తొలగించాలి

**కొమురవెల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :**
ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునే లబ్దిదారులకు ఇసుక, మొరం, మట్టి అన్ని ప్రభుత్వం సమకూర్చుతుందని ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవచ్చునని చెప్పిన ఆచరణలో అమలు కావడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాళ్లబండి శశిధర్

# రెడ్డి సంఘం నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

**-ఎమ్మెల్యే సమక్షంలో అధ్యక్షులు వెంకట్‌రెడ్డికి బాధ్యతలు**

**ఘట్‌కేసర్, సెప్టెంబరు8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ రెడ్డి సంఘానికి రెండు ఎకరాల ప్రభుత్వభూమి కేటాయించేందుకు తన వంతు కృషి చేస్తానని, భవనం నిర్మాణం కోసం రూ.20 లక్షలు ఇస్తామని మేడ్చల్‌శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగం లోనిఎస్ఎన్ఎన్ ఫంక్షన్‌హాలులో జరిగిన ఘట్‌కేసర్ రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి సమక్షంలో ఎన్నికల అధికారిగా వ్యవహరించిన కొమ్మిడి రాఘవరెడ్డి నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించిఎన్నిక ధృవపత్రాలను అందజేశారు. సంఘంపుస్తకాలు, రికార్డులు, దస్తావేజులను పాత కార్యవర్గం నుంచి నూతన కార్యవర్గానికి అప్పగించారు. సంఘం ఉపాధ్యక్షులుగా పలుగుల శ్రీకాంత్‌రెడ్డి, నుడి శ్రీకాంత్‌రెడ్డి, ప్రధానకార్యదర్శిగా కొమ్మిడి శివప్రదీప్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా కంభంలక్ష్మారెడ్డి, కోశాధికారిగా పాటి మహిపాల్‌రెడ్డి, కార్యవర్గసభ్యులుగా బీరెడ్డి రవీందర్ రెడ్డి, గడీల రాంచంద్రారెడ్డి, చందుపట్ల లక్ష్మారెడ్డి, సక్కురి శ్రీకాంత్‌రెడ్డి, బొక్క మల్లారెడ్డిలు ప్రమాణ స్వీకారం చేశారు. సంఘం సలహాదారులుగా మారం లక్ష్మారెడ్డి, కొమ్మిడి రాఘవరెడ్డిలను నియమించగా వారు మాట్లాడారు. ఈసందర్భంగా పలువురు నూతన కార్యవర్గాన్ని శాలువాలతో సన్మానించారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా రెడ్డి సంఘాన్ని బలోపేతం చేయాలన్నారు. గతంలో తాను తన సొంత నిధులు వెచ్చించి సిసి రోడ్డు, కుల సంఘాలకు భవనాలు, దేవాలయాల నిర్మాణం చేశామని, సేవ చేస్తేనే ప్రజలలో గుర్తింపు వస్తుందని అనుకుంటే ఏదైనా సాధించవచ్చని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మాజీ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైఎస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, సొసైటీ డైరక్టర్లు చందుపట్ల ధర్మారెడ్డి, రేసు లక్ష్మారెడ్డి, రెడ్డి సంఘం మాజీ అధ్యక్షులు కట్టా జనార్దన్‌రెడ్డి, దాత శశికాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్ రెడ్డి సంఘం అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేస్తున్న వెంకట్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్

## అభ్యంతరాలపై అవగాహన

**జిల్లేడు చౌదరిగూడెం, సెప్టెంబరు, 8,** (ప్రభాతవార్త): ఎంపీటీసీ పోలింగ్ స్టేషన్స్ , వార్డు విభజనలో అభ్యంతరాలు తదితర అంశాల గురించి రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ సోమవారం అవగాహన కల్పించారు. గుంజలపాడు ఎంపీటీసీ పోలింగ్ స్టేషన్ నంబర్ 32 ను చలివేంద్రం పల్లి లో ఏర్పాటు చేయాలని అఖిలపక్షం సభ్యులు సూచించారు. అలాగే ఇదివరకే గుర్తించిన డబుల్, చనిపోయిన వారి ఓటర్లు తొలగింపు విషయంలో నోటీసులు జారీ చేసి త్వరలో తొలగింపులు పూర్తి చేస్తామని తెలిపారు. అలాగే చేర్పులు మార్పులు గురించి నిరంతరం సంబంధిత ఫామ్ లో దరఖాస్తు చేసుకోవాలని తాసిల్దార్ జగదీశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ హనుమంత్ రెడి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చలివేంద్రం పల్లి రాజు, బాబురావు, బిఎస్పి మండల అధ్యక్షుడు చెన్నయ్య, డీఎస్పీ మండల అధ్యక్షుడు బిక్షపతి, టిడిపి అధ్యక్షుడు అబ్దుల్ రజాక్, బిజెపి మండల అధ్యక్షుడు రాజు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు

## ట్రాఫిక్ కానిస్టేబుల్ డేవిడ్ హఠాన్మరణం

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ ట్రాఫిక్ కానిస్టేబుల్ కె.డేవిడ్ (31) గుండెపోటుతో మృతిచెందాడు. ఘట్‌కేసర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న డేవిడ్ శనివారం రాత్రి అకస్మాత్తుగా కార్డియాక్ అరెస్టుతో మరణించాడు. ఇటీవలే ఆయన నెరేడ్‌మెట్ పోలీస్‌స్టేషన్ నుంచి ఘట్‌కేసర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీఎపై వచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రేపల్లె సమీపంలోని నగరం గ్రామానికి చెందిన డేవిడ్‌కు భార్యతో పాటు 3 నెలల పాప ఉంది. తల్లిదండ్రులతో కలిసి కుటుంబం మల్కాజ్‌గిరిలో నివాసం ఉంటున్నారు. డేవిడ్ హఠాన్మరణ పట్ల పలువురు అధికారులు, సిబ్బంది తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అంత్యక్రియల నిమిత్తం ప్రభుత్వం నుంచి రూ.30 వేలు, రాచకొండ కోఆపరేటివ్ సొసైటీ (ఆర్‌పిసిసిఎస్) ద్వారా రూ.60 వేలు కుటుంబానికి ఆర్థికసాయంగా అందజేశారు. ప్రభుత్వం అందించే ఇతర ప్రయోజనాలు, పోలీస్‌శాఖ సహకారాన్ని త్వరగా అందేలా చూస్తామని అధికారులు పేర్కొన్నారు. రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు, ట్రాఫిక్ అధికారులు డేవిడ్ సేవలను గుర్తుచేసుకుంటూ ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి ధైర్యంగా ఉండాలని తెలియజేశారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**శామీర్‌పేట, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
ఈ నెల 13వ తేదీ వరకు మేడ్చల్ కోర్టులో లోక్ అదాలత్ జరుగుతుందని చిన్న, చిన్న తగాదాలుతో కేసులు నమోదు అయిన వారు రాజీపడటానికి వీలు ఉన్న వారు ఇరువర్గాలు కోర్టుకు వచ్చి సద్వినియోగం చేసుకోవాలని జీనోమ్‌వ్యాలీ పోలీస్ ఇన్స్‌పెక్టర్ గోపగాని గురువయ్య సూచించారు. సోమవారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి జీనోమ్‌వ్యాలీ పోలీస్‌ఇన్స్‌పెక్టర్ జి.గురువయ్య ఈ సంరద్భంగ మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీ నుంచి 13వరకు మేడ్చల్ కోర్టులో అదాలత్ జరుగుతున్నట్లు కేసులు ఉన్న వారు రాజీ పడి కేసులను పరిష్కరించు కోవచ్చని లోక్‌అదాలత్‌లో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని ఆయన సూచించారు.

## ప్రభుత్వ పాఠశాలకు దాతలు చేయూత
### -దాతలను అభినందించిన ఎంఈఓ శంకర్ రాథోడ్



**అత్తాపూర్ సెప్టెంబరు8, ప్రభాతవార్త :** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రేమావతి పేట్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయురాలు మునీరా బేగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ హాజరై మాట్లాడారు....విద్యార్థులకు వాడకం వల్ల జరిగే అనార్ధాల కోసం వివరించారు. పిల్లలకు మరీముఖ్యంగా త్రాగే నీటిని ప్లాస్టిక్ బాటిల్, గ్లాసులతో తాగకుండా విద్యార్థుల అందరికి కమతం లక్ష్మి స్టీల్ వాటర్ బాటిల్స్ ,టీచర్ సరిత ,అంగన్వాడి టీచర్ వినోద, మాజీ విద్యా కమిటీ చైర్మెన్ పోనమోని మల్లేష్ యాదవ్‌ల సహకారంతో విశ్వనాథ్ పాఠశాలకి చైర్స్ ,టి.భవాని దాస్ పాఠశాలకి మైక్ సెట్ డొనేట్ చేయడం జరిగిందని వారు పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందించడం అభినందనీయమన్నారు. పాఠశాలలో రాత్రి వెళ్లలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతుండటంతో వాటిని అరికట్టడానికి పాఠశాల ప్రాంగణంలో సి. సి. కెమెరాలు ఏర్పాటుకు ఎడ్లకాడి నర్సింహ జ్ఞాపకార్థం ఎడ్లకాడి సూర్యం కుటుంబ సభ్యులు ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ జై రామ్ సంఘం అధ్యక్షులు గోల్కొండ రాజు కుమార్, పుస్తకాల మురళి మోహన్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బీరువా అందజేత

**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** అలియన్స్ జిల్లా సాయి గాయత్రి క్లబ్ అధ్యక్షులు జిడిగం ప్రసన్నాకుమారి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలలో భాగంగా సోమవారం క్లబ్ సభ్యుల దాతృత్వంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల డిగ్రీ కళాశాలలో విద్యార్థుల అవసరాల నిమిత్తం బీరువా అందించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ విద్యార్థులకు సేవ చేయడంలో అలియన్స్ ముందుంటుందన్నారు. కార్యక్రమంలో క్లబ్‌ప్రతినిధులు ఆత్మారాములు, వనజ, వైకుంఠం, శివకుమార్, మాధవి, కళాశాల ప్రిన్సిపల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతాప్‌రెడ్డిని పరామర్శించిన ఆర్యవైశ్య నాయకులు

**గజ్వేల్ టౌన్, సెప్టెంబర్ 8 (ప్రభాతవార్త):** బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి మాతృమూర్తి వంటేరు వజ్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న గజ్వేల్ ఆర్యవైశ్య నాయకులు సోమవారం ప్రతాప్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వజ్రమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో ఆర్యవైశ్య యువ నాయకుడు లింగారెడ్డి, తాజా మాజీ ఉపసర్పంచ్ తోట శ్రీనివాస్, గజ్వేల్ మాజీ ఉపసర్పంచ్ నంగునూరి సత్యనారాయణ, ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు మల్యాల భద్రయ్య, నాగేంద్రం, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## పతాప్‌రెడ్డిని పరామర్శించిన మహిపాల్‌రెడ్డి

**గజ్వేల్ టౌన్, సెప్టెంబర్ 8 (ప్రభాతవార్త):** గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి మాతృమూర్తి వంటేరు వజ్రమ్మ ఇటీవల మృతిచెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చిటుకుల మహిపాల్‌రెడ్డి, పిసిసి రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరిలు సోమవారం ప్రతాప్‌రెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భంగా వజ్రమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ఏయూలో బిజినెస్ ఇంటెలిజెన్స్ క్లబ్ ఎక్సెల్ ఆధారిత ఈవెంట్



.అనురాగ్ యూనివర్శిటీ సీఎస్‌సీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన బిజినెస్ ఇంటెలిజెన్స్ క్లబ్ ఎక్సెల్ ఆధారిత ఈవెంట్‌కు హాజరైన విద్యార్థులు.

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ వెంకటాపూర్ అనురాగ్ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం సీఎస్‌సీ విభాగం ఆధ్వర్యంలో బిజినెస్ ఇంటెలిజెన్స్ క్లబ్ ఎక్సెల్ ఆధారిత ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యాక్సెంచర్ క్వాలిటీ ఇంజినీర్ నితిన్ కసుబా పాల్గొని విద్యార్థుల సందేహాలను నివృతి చేశారు. ఈ కార్యక్రమంలో దాదాపు 90 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు నిర్వహకులు తెలిపారు. డేటా విశ్లేషణ, ఎక్సెల్ శక్తిపై యాక్సెంచర్ క్వాలిటీ ఇంజినీర్ నితిన్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోఈ డీన్. డాక్టర్ పి. విజయ్‌కుమార్, సీఎస్ఈ డీన్ జి. విష్ణుమూర్తి, ఫ్యాకల్టీ కో ఆర్డినేటర్లు జె. హిమబిందు, పిýయాంక, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం



మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తున్న బిజెపి నేతలు

**తలకొండపల్లి, సెప్టెంబర్8, ప్రభాతవార్త :** భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ భారత ప్రజలను దృష్టిలో ఉంచుకుని బలుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జీఎస్టీ టాక్స్ తగ్గించి పేద ప్రజల అభివృద్ధి కి నిత్యం పాటు పడుతున్న సందర్భంగా. పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు. ప్రజలతో కలిసి బిజెపి పార్టీ బూత్ అధ్యక్షులు. కల్వకోలు యాదగిరి. రాము అధ్వర్యంలో. భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చెయ్యటం జరిగింది. అనంతరం స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధికార ప్రతినిధి సూరెడ్డి శ్రీనివాస్ రెడ్డి. రాష్ట్ర కిసాన్ సెల్ కార్యవర్గ సభ్యులు శేఖర్ రెడ్డి. మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్. మైనారిటి జిల్లా అధ్యక్షుడు సాదక్ అల్లీ. పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు పల్లి వెంకటయ్య. మల్లేష్ గౌడ్. ల్టీ ఆరీఫ్. రాఘవేందర్ గౌడ్.అశోక్ చారి . శరత్ చారి. సతీష్ చారి శివ.అంజనేయులు గౌడ్ . రాజు.. బిజెపి కార్యకర్తలు. అభిమానులు. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపూజోత్సవం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

**తలకొండపల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** తలకొండపల్లి పాఠశాల ఆవరణలో స్థానిక మాజీ సర్పంచ్ దోమ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా దోమ మోహన్ రెడ్డిమాట్లాడుతూ ఉపాధ్యాయులు వెలుగుతున్న కొవ్వతిల కరుగుతూ తమ జ్ఞానాన్ని విద్యార్థిని విద్యార్థులకు పంచి వారి జీవితాల్లో వెలుగులు నింపి ఆనందపడేవారే ఉపాధ్యాయులని! అలాగే వర్షాని కురిసే నల్లటి మబ్బులు తమకోసం ఒక్క నీటి చుక్కను సైతం దాచుకోకుండా వర్షం కురిసినట్లు ఉపాధ్యాయుడు తన జ్ఞానాన్ని మొత్తం విద్యార్థులకు పంచి ఆనందపడతాడని అలాంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను సన్మానించుకోవడం ఎంతో గర్వంగా ఉందని ఈ సందర్భంగా వారు ఉపాధ్యాయులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చంపా నాయక్.. మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో పాటు సమాజ శ్రేయస్సు కోరే గొప్ప గొప్ప వ్యక్తుల సలహాలు సూచనలు సైతం విద్యార్థి ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగపడతాయని అలాగే విద్యార్థిని విద్యార్థులు సమయపాలనను పాటించాలని సూచించారు.కార్యక్రమంలో ఎంఈఓ చాంప్ల నాయక్, ఝాన్సీ లక్ష్మి, అంజయ్య సార్, కళాశాల ప్రిన్సిపల్ కృష్ణ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు స్థానిక మాజీ సర్పంచ్ దోమ మోహన్ రెడ్డి, లలిత జ్యోతయ్య, మాజీ ఉపసర్పంచ్ అనిల్, చుక్కాపూర్ మాజీ ఎంపిటిసి దాసరి యాదయ్య, ఎం ఆర్ ఎఫ్ టైర్స్ ఏమి రెడ్డి రంగారెడ్డి, పాండు,రవీందర్ యాదవ్, అనిల్ కుమార్, కాటిక నరేష్, శ్రీకాంత్, శేఖర్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొని ఇట్టి సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన నాయకులు

**తలకొండపల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల కేంద్రంలో ఇటీవల మృతి చిందిన భాషామోని మహేష్ , ఎర్ర గౌరమ్మ ల కుటుంబ సభ్యులను సోమవారం తలకొండపల్లి మాజీ సర్పంచ్ పెరుమాళ్ లలిత జ్యోతయ్య ల ఆధ్వర్యంలో పరామర్శించి వారు మృతి చెందడం బాధాకరమని సందర్భంగా తెలిపారు. అనంతరం ఉప్పల ట్రస్టు నుంచి 3000 చొప్పున ఇద్దరి కుటుంబసభ్యులకు అందజేశారు . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జ్యోతయ్య, సింగిల్ విండో డైరెక్టర్ యాదయ్,నాయకులు వెంకయ్య ,కోటేశ్వర, శ్రీను, విఠల్,రవికుమార్,వెంకయ్య,యాదయ్య ,దశరథం, నరసింహ, మల్లేష్, కృష్ణయ,ఇంద్రయ్య,జన్య,వెంకటేష్,యాదవ్ లు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలంటూ కమిషనర్‌కు వినతి



తూంకుంట మున్సిపల్ కమిషనర్‌కు వివిధ వార్డులలో సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రాలు అందజేసిన శామీర్‌పేట మండల సిపిఐ నాయకుల దృశ్యం

**శామీర్‌పేట, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** తూంకుంట మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని శామీర్‌పేట మండల సిపిఐ కార్యదర్శి నరేంద్ర ప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం శామీర్‌పేట మండలంలోని తూంకుంట మున్సిపల్ కార్యాలయం వద్ద జిల్లా సిపిఐ కమిటీ పిలుపు మేరకు వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ధర్నా చేసి మున్సిపల్ కమిషనర్ ఎంఎస్ఆర్ జ్యోతిని సిపిఐ నాయకులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. రోడ్లను మరమ్మతులు చేయించాలని, శామీర్‌పేట పెద్దమ్మ కాలనీలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని, ఇంటింటికి త్రాగునీరు అందించాలని కోరారు. చెరువు,కుంటలను కాపాడాలని, ఎఫ్‌టిఎల్ హద్దులను ఏర్పాటు చేయించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు బస్సు సౌకర్యాలు కల్పించాలన్నారు. వార్డులలో నెలకొన్న సమస్యలపై సమీక్షించి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు శామీర్‌పేట గ్రామ సిపిఐ కార్యదర్శి డి.భూమయ్య, నాయకులు సోగడ రమేశ్, ఎం.గౌరి, కె.వసంత, కె.మోహన్, పలువురు పాల్గొన్నారు.

# పేదల అభ్యున్నతికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**కేశంపేట సెప్టెంబర్ 8 ప్రభాతవార్త** కేశంపేట మండల కేంద్రంలోని విలేకరుల సంక్షేమ సంఘం కార్యాలయంలో సోమవారం ప్రెస్ మీ ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతికి, పేద ప్రజల కు అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని అన్నారు. నిరుపేదలైన గ్రామీణ ప్రాంతం వాసులకు అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వెళ్లేందుకు అంబులెన్స్ సౌకర్యాలు సరిపడలేనందున ప్రతి మండలానికి నూతనంగా ఒక అంబులెన్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కేశంపేట మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న ఆసుపత్రికి దాదాపుగా 29 లక్షల నిధులను మంజూరు చేసి ఆసుపత్రి బాగుపరిచి 30 పడకల ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకువచ్చి పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. అల్వాల్ కాకునూర్ బొదునంపల్లి గ్రామాలలో అంగన్వాడి భవనాలు అస్తవ్యస్తంగా ఉండి చిన్న పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు అన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని అంగన్వాడి భవనాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. లేమామిడి, నిద్ర వెల్లి గ్రామాలలో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉండేదని విద్యుత్ సమస్యలు తీర్చేందుకు గ్రామానికి 10 లక్షల చొప్పున రెండు గ్రామాలకు 20 లక్షలు మంజూరు చేయించి విద్యుత్ సమస్య లేకుండా చేశామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం ఉన్న ప్రభుత్వమని ఇది ప్రజా పాలన అని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికంగా వర్షాలు కురిసి దాదాపు పదివేల ఎకరాలలో వ్యవసాయం విస్తరించి ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని అన్నారు. యూరియా విషయానికొస్తే అది కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన విషయమని యూరియాను కేంద్రం ఇవ్వాలి రాష్ట్ర ప్రభుత్వం దానిని సప్లై చేయాలి కానీ అదంతా తప్పంతా కాంగ్రెస్దే అన్నట్లు బిజెపి నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారని వాటిని పక్కకు పెట్టి రైతులకు యూరియా కొరత తీర్చేందుకు ఉన్నత స్థాయి అధికారులు, మంత్రులు కృషి చేస్తున్నారని ముఖ్యంగా యూరియా కొరతకు గత మూడు నెలల క్రితం విదేశాలకు మనకు జరిగిన యుద్ధం కారణంగ ఆలస్యమైందన్నారు, కొంతమంది బిజెపి నాయకులు కావాలని కాంగ్రెస్ ప్రభుత్వం పై దుమ్మెత్తి పోసే విధంగా గొప్పలు చెప్పి ఇప్పుడు ముఖం చాటేసారని ఆయన ఎద్దేవా చేశారు. రైతులు గ్రామాల ప్రజలు విషయాన్ని అర్థం చేసుకుని బిజెపి నాయకులు చెప్పే సొల్లుకబుర్లు వినవద్దని అన్నారు. విలేకరుల ఉద్దేశించి మాట్లాడుతూ మండలానికి చెందిన విలేకరులు సమస్యలను ఎప్పటికప్పుడు వెలికితీస్తూ నా దృష్టికి దృష్టికి తీసుకువస్తున్నారని సమస్యలను తీర్చేందుకు నాకు చాలా సులువు అవుతుందని, విలేకరుల సహకారం ఎంతో గొప్పదని విలేకరుల విలేకరుల సంక్షేమ సంఘం కార్యాలయానికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కేశంపేట మండల అధ్యక్షుడు గూడా వీరేశం, కేశంపేట మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బీసా కరుణాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సురేష్ రెడ్డి, రమేష్, శ్రీకాంత్ రెడ్డి, రావుల పెంటయ్య ముదిరాజ్, జంగయ్య, భీమయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ విద్యార్థులు లైబ్రరీని ఎక్కువగా ఉపయోగించుకోవాలి

**-చెడు అలవాట్లకు బానిస కావద్దు**

**-మాజీ సిబిఐ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ**





విద్యార్థుల పరిచయ కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ సిబిఐ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ

**కీసర,సెప్టెంబర్8,ప్రభాతవార్తః** ఇంజనీరింగ్ విద్యార్థులు లైబ్రరీని ఎక్కువగా ఉపయోగించుకోవాలని మాజీ సిబిఐ జాయింట్ డైరెక్టర్ వి.వి.లక్ష్మీనారాయణ అన్నారు.సోమవారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని బోగారం గ్రామంలో గల హోలీమేరీ కళాశాలలో నూతన విద్యార్థుల పరిచయ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఫౌండర్ చైర్మన్ అరిమంద వరప్రసాద్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.తన స్వాగత ఉపన్యాసంలో ఎడ్యుకేషన్ యొక్క గొప్పతనాన్ని,చదువు యొక్క ప్రాముఖ్యతను వివరించారు.లండన్ నగరంలో ఆక్‌ఫర్డ్ యూనివర్సిటీని సందర్శించినప్పుడు తాను ఒక విషయాన్ని గమనించానని అది వయస్సుతో సంబంధం లేకుండా వయస్సు పై బడిన వారు,వృద్దులు కూడా చదువుకుంటున్నారని అది తనను ఎంతో ప్రభావితం చేసిందని అన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు సినిమాలు,సోషల్ మీడియాలో సమయం వృధా చేయకుండా తమ భవిష్యత్తును ఈ 4 గోడల మద్య 4 సంవత్సరాల భవిష్యత్తును ఇక్కడే తీర్చి దిద్దుకోవాలని చెప్పారు.స్వేచ్ఛకు,బాధ్యత,సైన్సు,ఇంజనీరింగ్,టెక్నాలజీకి మద్య వ్యత్యాసాన్ని సోదాహరణంగా వివరించారు.విద్యార్థులు ఇంజనీర్లుగా కాకుండా ఇంజనీర్ లీడర్లుగా ఎదగాలని వారితోనే దేశ అభివృద్ది ఆధారపడి ఉందని పేర్కొన్నారు.కొండ విశ్వేశ్వరయ్య,అబ్దుల్ కలాం,కురియన్ వరప్రసాద్‌రెడ్డి,సత్యాగారెళ్ల వంటి వారు తాము ఇంజనీర్లుగా కాకుండా ఇంజనీర్ లీడర్లు గానే వారు అత్యున్నత స్థానాన్ని అధిరోహించారని చెప్పారు.అలాగే లైబ్రరీ,ప్లే గ్రౌండ్‌లో విద్యార్థులు అధిక సమయం గడపాలని అన్నారు.అవి మానసిక వికాసానికి ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. సమాజంలో ఎంతోమంది హీరోలు ఉన్నారని వారి గురించి తెలుసుకోవాలని అనగా చొంతకింది మల్లేశం,ధశరధ్ మాండి,ఉదంత్ మరారి వంటి వారి చరిత్ర తెలుసుకోవాలని హితవు పలికారు.శరీరాన్ని, మెదడును, మాటతీరును,చరిత్ర అధ్యయనం చేయాలని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా చక్కగా వివరించారు.కళాశాల చైర్మన్ అరిమంద సిద్దార్థరెడ్డి మాట్లాడుతూ తన కాలేజీ పూర్వ విద్యార్థులు ఇద్దరు మిలియన్ డాలర్ల స్టార్టప్ కంపెనీలు నిర్వహిస్తున్నారని అలాగే మరో ఇద్దరు పూర్వ విద్యార్థులు జొన్నలగడ్డ సిద్దార్ద,అవినాష్‌లు కళారంగంలో చేస్తున్నారని,ఈ కళాశాలకు ముఖ్య అతిథులుగా విచ్చేసారని వారిని చూసినప్పుడు మనసు ఎంతో గర్వంతో ఉత్తేజమవుతుందని మీలో అందరూ అలా గొప్పవారిగా మారాలని ఆకాక్షించారు. విద్యార్థులు మంచిగా చదువుకుని తమ తల్లిదండ్రులకు తమ కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అడ్వైజిలి వ్యవస్థాపకుడు హర్ష కనకాల,ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం,డీన్ అకాడమిక్ డాక్టర్ చంద్రశేఖర్,తల్లిదండ్రులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

**-జవహర్‌నగర్ డంపింగ్‌యార్డు కలుషిత నీరుతో చెరువుల్లో చేపల మృత్యువాత**

**-కలెక్టరేట్ వద్ద మత్సకారుల ధర్నా**





మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద మత్సకారులను ప్రభుత్వం ఆదుకోవాలని,జవహర్‌నగర్ డంపింగ్‌యార్డు,పరిశ్రమల కలుషిత నీటిని అరికట్టాలని మత్సకారులు ధర్నా చేసిన దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 8,ప్రభాతవార్త** మత్సకారులను ప్రభుత్వ ఆదుకోవాలని, జవహర్‌నగర్ డంపింగ్‌యార్డు మురికి కలుషిత నీరుతో పాటు చర్లపల్లి పారిశ్రామిక వాడ నుంచి రసాయనిక కలుషిత నీరు భారీ వర్షాలతో ఏదులాబాద్ చెరువులోకి చేరటంతో లక్షలాదిగ చేపలు మృత్యువాత పడినట్లు మత్సకారుల సంఘం సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద మత్సపారిశ్రామిక సహకార సంఘం ఏదులాబాద్ సంఘం చైర్మన్ చిర్ర రత్నం, జిల్లా మత్స సహకార సంఘం చైర్మన్ మన్నెరాజు ఆధ్వర్యంలో మత్సకారులు కలెక్టరేట్ వద్ద ధర్నా చేసి ఆందోళన వ్యక్తం చేశారు. వీరికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి ఈ ధర్నాలో పాల్గొని మద్దతు పలికి మత్సకారులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆ కలుషిత నీటిపి మూసిలోకి నేరుగా మళ్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారితో పాటు మత్సకారులు మాట్లాడుతూ ఘట్‌కేసర్ మున్సిపాల్టీ పరిధిలోని ఏదులాబాద్ చెరువు మత్స పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు చెరువులోకి కలుషిత నీరు చేరటం వల్ల లక్షలాదిగ చేపలు మృత్యువాతపడి మత్సకారుల కుటుంబాలు జీవనోపాది కోల్పోవలసి వస్తుందన్నారు. ఈ చెరువుపై సుమారు 350కుటుంబాలు వెయ్యి మంది వరకు జనాభా ఆధార పడి ఉంటుందన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో జవహర్‌నగర్ డంపింగ్‌యార్డు నుంచి కలుషిత నీరు, చెర్లపల్లి పారిశ్రామిక వాడ నుంచి రసాయనాల కలుషిత నీరు, నాగారం, ఘట్‌కేసర్ మున్సిపాల్టీల నుంచి మురికి నీరు వచ్చి ఏరుమలై వాగులో కలిసి ఏదులాబాద్ చెరువులోకి చేరి చేపలు లక్షలాదిగ చనిపోయినట్లు, గత పదేళ్ల నుంచి ఇదే పరిస్థితి ఏర్పడుతుందని, ఆ మురికి,రసాయనిక కలుషిత నీటిని చెరువులోకి చేరకుండ అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. ఏదులాబాద్ చెరువు కింద 3వేల ఎకరాలకు సాగు జరుగుతుందని, ఆ నీటి ద్వారా పంటల దిగుబడి కూడ దారుణంగ పడిపోతున్నట్లు వారు ఆందోళన వ్యక్తం చేశారు. పశువులు కూడ ఆ నీరు తాగే పరిస్థితి లేదన్నారు. ఏరుమలై వాగును ఘనపూర్ మీదుగా మూసిలో కలపాలని వారు కోరారు. ఆ తరువాత జిల్లా కలెక్టర్ మనుచౌదరిని కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో కలిసి వారు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో పెద్ద ఎత్తున మత్సకారుల సంఘాల నాయకులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్లు పెంచాలి : ఎంఆర్‌పిఎస్



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నాలో పాల్గొని మాట్లాడుతున్న ఎంఆర్‌పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్.వై.అశోక్,పాల్గొని మద్దతు పలికిన బిజెపి రాష్ట్ర నాయకులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి,పాల్గొన్న ఎంఆర్‌పిఎస్ నాయకుల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 8, ప్రభాతవార్త** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మెనిఫెస్టోలో తెలిపిన విధంగా వికలాంగులకు, ఒంటరిమహిళలకు, వృద్దులకు,వితంతులకు పెన్షన్లు పెంచి ఇవ్వాలని ఎంఆర్‌పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్.వై.అశోక్ డిమాండ్ చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రకటించిన విధంగ రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్లు వెంటనే పెంచి ఇవ్వాలని ధర్నా చేశారు. చేయూత పెన్షన్‌దారుల హక్కుల పోరాట సమితి, ఎంఆర్‌పిఎస్ ల ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ సందర్భంగ పాల్గొన్న ఎంఆర్‌పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్.వై.అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముందుగా చెప్పిన విధంగా పెన్షన్లు పెంచి ఇవ్వాలని, అధికారంలోకి వచ్చాక పెన్షన్ల పెంపు విషయం మరిచిందని విమర్శించారు. ఎంఆర్‌పిఎస్ పేద ప్రజల పక్షాన ఉండి పోరాడుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన దాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వికలాంగులు, వితంతులు, ఒంటరి మహిళలు, వృద్దులు ప్రభుత్వం పెన్షన్లు పెంచుతుందని ఎదురు చూస్తున్నారని, ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఎన్‌వై.అశోక్ డిమాండ్ చేశారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి పాల్గొని వారికి మద్దతు పలికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరిచిందని, వెంటనే పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా కార్మికుల, కర్షకుల సమస్యలు కూడ ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆ తరువాత కలెక్టరేట్‌లో పెన్షన్లు ప్రభుత్వం చెప్పిన విధంగా పెంచాలని డిమాండ్ చేస్తూ అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా నాయకులు, పలు మండలాల, మున్సిపాల్టీలకు చెందిన ఎంఆర్‌పిఎస్ నాయకులు కేశపాగ రాంచందర్, తిప్పారం లక్ష్మణ్, వంగ ప్రణయ్, చంద్రశేఖర్, నల్ల కృష్ణ, మర్యాల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక



నియామక పత్రం అందజేస్తున్న ఎక్సైజ్ అధికారులు

**ధారూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** ధారూర్ మండల పరిధిలోని నాగారం గ్రామంలో గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక సోమవారం నిర్వహించారు. ఈ ఎన్నికలో నాతన అధ్యక్షులుగా శ్రీకాంత్ గౌడ్, ఉపాధ్యక్షులుగా మల్లేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం ఎక్సైజ్ అధికారులు అధికారి కంగా నియమక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ,గౌడ సంఘ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలి

**పిఎసిఎస్ మాజీ చైర్మన్ పాటి జగన్మోహన్ రెడ్డి**





**మొయినాబాద్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** ప్రభుత్వ బడిలో చదువుకునేటువంటి నిరుపేద విద్యార్థులు గోప్ప,గోప్ప చదువులు చదువుకోని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి, ఉన్నతమైన లక్ష్యాలను చేరాలని పిఎసిఎస్ మాజీ చైర్మెన్ పాటి జగన్మోహన్ రెడ్డి, అన్నారు, సోమవారం ఆయన మొయినాబాద్ మున్సిపాలిటి పరిధిలోని పెద్దమంగళారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 150 మంది, విద్యార్దులకు ఉచ్చితంగా పాదరక్షాలు, షూస్ సాక్సులు, పంపిణి చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఉన్నత స్థాయికి చెరిన ఎంతో మంది మేధావులు, గోప్పగోప్ప, సైంటిస్టులుగా ఎదిగినవారు, ఒక్కనాడు ప్రభుత్వ బడిలో చదివినవారే అని గుర్తుచేస్తు, పేదరికం పోవాలంటే ఉన్నతమైన చదువులు చదువుకోవాలని, సమాజంలో గౌరవంగా బ్రతుకాలంటే చదువు ఎంతో దోహదపడుతుందన్నారు, గోప్ప చదువులు చదువుకోని, గురువులకు, కన్నవారికి పేరుప్రక్యాతలు తీసుకురావాలని అన్నారు, ప్రభుత్వ పాఠశాల విద్యార్దులకు అన్ని రకాలుగా ప్రోత్సహం అందిస్తు అండగా ఉంటామన్నారు, విద్యార్దులకు అవసరమైన సామాగ్రిని అందజేస్తామని చెప్పారు, పాఠశాల అభివృద్దికి ఎల్లవేళల కృషిచేస్తామని హామి ఇచ్చారు, పాఠశాల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలు గడ్డిని డ్రోజర్‌తో తోలగించి చదునుచేయించారు, ఇంకా పాఠశాలకు ఎలాంటి అవసరాలు ఉన్నప్పటికి తన వంతు బాధ్యతగా సహయ సహకారాలు అందిస్తానని అన్నారు, ఈ కార్యాక్రమంలో ప్రధానోపాధ్యాఉరాలు శోభరాణి, ఉపాధ్యాయులు ఉమాదేవి, అలివేలు, బిబి హాజ్రా, గ్రామస్తులు వీరారెడ్డి, ఒంరెడ్డి, రాజేందర్ రెడ్డి, శంకర్,, మల్లేష్, నిజాం, జనార్దన్‌రెడ్డి, నర్సింహ, ప్రశాంత్ తధితరులు పాల్గోన్నారు,

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ రఘునందన్

**షాద్‌నగర్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** షాద్‌నగర్ నియోజకవర్గ కేశంపేట మండలం సాక్షి తెలుగు దినపత్రిక జర్నలిస్టు రఘునందన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలయ్యా రు. ఆయనతోపాటు ఆయన కుమారుడుకు కూడా గాయాలయ్యాయి. ఇటీవల బైకుపై ప్రయాణిస్తున్న సమయంలో కుక్క అటు రావడంతో రఘునందన్ ఆయన కుమారుడు బైక్ పై నుండి కింద పడ్డారు. ఈ ప్రమాదంలో రఘునందన్ చేయి విరిగింది. అదేవిధంగా తీవ్ర గాయాలు అయ్యాయి ఆయన కుమారుడికి కూడా గాయాలు అయ్యాయి. ఈ సమాచారం తెలుసుకున్న టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్, నరేష్ ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టు ఎండి ఖాజా బాషా కెపి, జిల్లా నాయకులు నరసింహారెడ్డి, అదేవిధంగా మాజీ జర్నలిస్టు కృష్ణారెడ్డి తదితరులు రఘునందన్ స్వగృహంలో ఆయనను కలుసుకొని పరామర్శించారు. గాయాల నుండి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కష్ట సమయంలో టిడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టులకు అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. అవసరమైతే సంఘం తరపున వైద్య ఖర్చులు భరిస్తామని స్పష్టం చేశారు.

## విలేఖరిపై దాడి మీడియా స్వేచ్ఛను హరించడమే..!

**సందీప్ పై దాడిని ఖండించిన టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు**



నందిగామ పోలీస్ స్టేషన్ ముందు మాట్లాడుతున్న టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు.

**నందిగామ సెప్టెంబర్ 8 ప్రభాతవార్త** గణేష్ నవరాత్రి వేడుకల్లో మీడియా ప్రతినిధి చెనగళ్ల సందీప్ పై యువకులు ముకుమ్మడిగా దాడి చేసి గాయపరచడం మీడియా స్వేచ్ఛను హరించడమేనని షాద్నగర్ టిడబ్ల్యూజేఎఫ్ డివిజన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ అన్నారు.గత నాలుగు రోజుల క్రితం నందిగామ 5 వ వార్డ్ లో నెలకొల్పిన వినాయకుని వద్ద చోటు చేసుకున్న వివాదంపై షాద్నగర్ టిడబ్ల్యూజేఎఫ్ సీనియర్ నేత ఎండి ఖాజ పాష తో కలిసి నందిగామ పోలీస్ స్టేషన్ సందర్శించి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ ను దాడి ఘటనపై ఆరా తీశారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అనుసంధానకర్తలుగా వ్యవహరిస్తూ అనునిత్యం ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల దరికి చేర్చడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు. అధికార పార్టీలోని ఓ తాజా మాజీ ప్రజా ప్రతినిధి అనుచరులు మద్యం మత్తులో వీధి రౌడీల్లా ప్రవర్తించి రిపోర్టర్ ను గాయపరచడమే కాకుండా కాలనీ ప్రజలను భయం భ్రాంతులకు గురి చేయడం దుర్మార్గమన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు లక్కాకుల రమేష్, ఆంజనేయులు గౌడ్, కార్యదర్శి నరేష్, ఫెడరేషన్ నాయకులు ఖాజపాష నరసింహారెడ్డి, సభ్యులు యాదయ్య, గోవింద్ కర్ణప్ప,ఇప్పల బాలు, హరిజీవన్, మధు, విష్ణు, శ్రీహరి గౌడ్, వెంకటేష్ గౌడ్,జె చంద్రం, అగ్గిసూరి, అశోక్, రమేష్, కోర్ల నరసింహులు తదితరులున్నారు.

## దేవరయాంజాల్‌లో గురుపూజోత్సవ కార్యక్రమం



దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురుపూజోత్సవం ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం జరిగిన దృశ్యం

**శామీర్‌పేట, సెప్టెంబరు 8, ప్రభాతవార్త** దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురుపూజోత్సవ కార్యక్రమం జరిగింది. సోమవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈ నెల 5వ తేదీన మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాదాకకృష్ణ జయంతి,ఉపాధ్యాయ దినోత్సవం రోజున సెలవు రోజు కావటంతో సోమవారం గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగ నిర్వహించి ఉపాధ్యాయులను సన్మానించారు. సరేపల్లి రాదాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆ తరువాత ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బాలేశ్‌ను, కళ్యాణిలను, ఉపాధ్యాయులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఉపాధ్యాయులు అందిస్తున్న విద్యాసేవలను పలువురు ప్రశంసించారు. ఇటీవలనే పదవీ విరమణ చేసిన గణితశాస్త్ర ఉపాధ్యాయులు నారెడినడ హరికృష్ణరెడ్డిని సత్కరించి సన్మానించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ పాటలు, నాటికలు, నృత్యాలతో వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. గురుపూజోత్సవ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, పురప్రముఖులు బెజగం ఆనంద్, డాక్టర్ సింగం రామారావు, డాక్టర్ ప్రహ్లాద్, చింతల శ్రీనివాస్‌రెడ్డి, రామాలయం మాజీ ధర్మకర్తలు పి.నర్సింహ్మారెడ్డి పలువురు పాల్గొని ప్రధానోపాధ్యాయులను,ఉపాధ్యాయులను ఘనంగ సన్మానించారు. పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు బిటి రోడ్డుకు మోక్షం

**-ఏప్రిల్ నెలలో ఎమ్మెల్యే శంకుస్థాపన**

**-ఐదు నెలల తర్వాత ప్రారంభానికి నోచుకున్న రోడ్డు**



**మంచాల సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**

మంచాల మండలం ఆగపల్లి నుండి నోముల వరకు నాలుగు కోట్లతో ఏప్రిల్ నెలలో ఎమ్మెల్యే శంకుస్థాపన చేయగా ఎట్టకేలకు బుధవారం పనులు ప్రారంభించారు. గ్రామస్తులు ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న ఈ బీటీ రోడ్డు కి మోక్షం కలిగినందుకు చుట్టు గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే శంకుస్థాపన చేసిన రోడ్డుకి ప్రారంభానికి ఐదు నెలలు పట్టిందని ఇకనైనా బీటీ రోడ్డు పనులు వేగవంతం చేసి తొందర్లోనే రోడ్డు పనులు పూర్తి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పెట్రోల్ బాటిల్‌తో సబ్ స్టేషన్‌లో మాజీ ఉప సర్పంచ్



**మంచాల సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**

మంచాల మండలం విద్యుత్ కేంద్రంలో జాపాలకు చెందిన మాజీ ఉపసర్పంచ్ మల్లప్ప తన పొలంలో విద్యుత్ అధికారులు ఎలాంటి సమాచారం లేకుండా స్తంభాలను పాతారని గత మూడు రోజుల క్రితం మంచాల విద్యుత్ ఏఈ బాజీ సింగ్ కి ఫిర్యాదు చేశారు. మూడు రోజులుగా ఏ ఈ స్పందించట్లేదని సబ్ స్టేషన్లో నిరసనకు దిగారు. స్తంభాలను తొలగించకపోతే పెట్రోల్ బాటిల్ తో నిరసన వ్యక్తం ఏ.ఈ ప్రైవేట్ కాంట్రాక్టర్ తో కుమ్మక్కై తన పొలంలో స్తంభాలు పాతాడని ఆరోపిస్తున్నాడు. పోలీసుల రాకతో సమస్య తాత్కాలికంగా సర్దుమనిగింది. మంగళవారం తీసివేస్తానని ఏ.ఈ బాజీ సింగ్ అన్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించాలని కమిషనర్ వినతి



కేఎల్. మహేంద్రనగర్ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని కేఎల్. మహేంద్రనగర్ కాలనీలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని వెంటనే పరిష్కరించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు సోమవారం మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. వికలాంగులు నివాసం ఉండే కేఎల్ మహేంద్రనగర్ కాలనీలో గత 14 సంవత్సరాలుగా ఫ్లోరైడ్ తో కూడిన బోరు వాటర్‌నే తాగుతున్నారని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు తాగునీరు సరఫరా చేస్తున్న వికలాంగులు నివాసం ఉండే కాలనీకి తాగునీటిని ఇటు అధికారులు, అటు నాయకులు సరఫరా చేయడం లేదని అన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి కేఎల్. మహేంద్ర నగర్ కాలనీకి తాగునీటిని సరఫరా చేయాలని కోరుతూ సీపీఐ మండల కార్యదర్శి లొట్టి ఈశ్వర్ ఆధ్వర్యంలో కమిషనర్‌కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కె. జయచంద్ర, ఎస్‌కె. అన్వర్‌పాషా, ఎ. అంకాలప్ప, ఎస్. రాములు. ఎం. శ్యాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అధ్యాపకులను నియమించాలని తల్లిదండ్రుల నిరసన



**పరిగి సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**

వికారాబాద్ జిల్లా, పరిగి తుంకుల్ గడ్డలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో మూడు నెలలుగా భోధించే అధ్యాపకులు లేరని, వెంటనే అధ్యాపకులను నియమించాలని డిమాండ్ చేస్తూ కళాశాల ముందు విద్యార్థినుల తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు..గణితం,రసాయనశాస్త్రం భోధించడానికి మూడునెలలుగా తరగతులు నిర్వహించట్లేదని విద్యార్థినులు ఆంధోళన చెందుతున్నారని, వారి తల్లిదండ్రులు సోమవారం కళాశాల గేటు ముందు నిరసన చేపట్టారు. తమ పిల్లలని దూర ప్రాంతాల నుంచి తీసుకొచ్చి కళాశాలలో చేరిస్తే అధ్యాపకులు లేక విద్యా బోధన జరగడంలేదని,తమ పిల్లల భవిష్యత్తుకు ఇబ్బందులు కలుగుతుందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు..గత నెలలో కళాశాల విద్యార్థినిలు తిండి తిప్పలు మానేసి 24 గంటల నిరసన ధర్నా చేపట్టిన కూడా ఇప్పటివరకు కళాశాల ప్రిన్సిపాల్, అధికారులు స్పందించట్లేదని తెలిపారు. తల్లిదండ్రులు ప్రిన్సిపల్ ని నిలదీయడంతో ఎలాంటి సమాధానం చెప్పకుండా ప్రిన్సిపల్ వెనుతిరిగారని తల్లిదండ్రులు వాపోయారు.. ఫ్యాకల్టీ వస్తేనే తమ పిల్లలు ఉత్తీర్ణతలు సాధిస్తారని, ఫ్యాకల్టీ లేకపోతే తమ పిల్లల భవిష్యత్తు నాశనం అయిపోతుందని ఆవేదన చెందుతున్నామని, అధికారులు స్పందించి అధ్యాపకులని నియమించాలని కోరారు.

## ఓటర్ లిస్టు పై అభ్యంతరాలు ఉంటే తెలపండి : ఎంపిడివో



**కేశంపేట సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సోమవారం కేశంపేట మండలంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులకు కేశంపేట మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఓటర్ లిస్టులో ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 12 బుధవారం లోపు తెలియ పరచాలని, వాటితో పాటు పోలింగ్ బూతుల వివరాలు తెలియజేసి వాటిపై కూడా ఏమైనా అభ్యంతరాలు ఉంటే అధికారులకు తెలియపరచాలని కేశంపేట మండల పరిధిలో మొత్తం 12 ఎంపీటీసీ స్థానాలు 1 జడ్పిటిసి స్థానం 61 పోలింగ్ బూత్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీడీవో రామచంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**-ఆర్డిఓ సరితకు బికేఎంయు నాయకులు వినతి**



ఆర్డీవో సరితకు వినతి పత్రం అందజేస్తున్న బికేఎంయు నేతలు

**షాద్‌నగర్, సెప్టెంబర్8, ప్రభాతవార్త:** తెలంగాణ వ్యవసాయ కార్మికుల ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ షాద్ నగర్ ఆర్డిఓ సరితకు డిమాండ్లతో కూడిన విన్నతి పత్రాన్ని బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య ఆధ్వర్యంలో ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టంగుటూరి నరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు అమలు పరుస్తామని హామీ ఇచ్చిందని ఆరు గ్యారెంటీలు సక్రమంగా అమలు కాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారు విమర్శించారు అందులో ముఖ్యమైనది ఇందిరమ్మ ఇండ్ల పథకం ఎస్సీ ఎస్టీలకు ఆరు లక్షలు ఇస్తామని ప్రొసీడింగులు ఇచ్చి ఐదు లక్షలు ఇస్తున్న పరిస్థితి ఉందని వారు ఈ సందర్భంగా తెలియజేశారు 200 యూనిట్ల వరకు విద్యుత్తు ఫ్రీ అని కొంతమందికే అమలు అవుతున్న పరిస్థితి ఉందని చాలా మంది ఆఫీసుల చుట్టూ తిరిగి అలసిపోతున్న పరిస్థితి ఉంది కానీ పరిష్కారం జరగడంలేదని అన్నారు హామీలను ఎప్పుడు అమలు పరుస్తారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని వారు ప్రశ్నించారు తుఫాను వల్ల గ్రామీణ ప్రాంతంలో రోడ్లన్నీ గుంతలమయమయ్యాని ఆ కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే మరమ్మతులు చేపట్టాలని వారు ఆర్డిఓ గారి దృష్టికి తీసుకువెళ్లారు. గృహలక్ష్మి పేర తెల్ల రేషన్ కార్డు ఉన్న ఇంటి యజమాని మహిళకు నెలకు 2500 ఇస్తామని చెప్పి నేటికీ ఆ పథకాన్ని అమలు పరస్ప లేరని ఇదెక్కడి విడ్డూరమని వారు వ్యాపోయ్యారు. యూరియా కోసం రాష్ట్రంలో ఉన్న రైతాంగమంతా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉంది వెంటనే రైతులందరికీ యూరియా సప్లై చేసి ఆ సమస్యకు పరిష్కారం చూపాలని తెలియజేశారు లేనియెడల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనల కార్యక్రమాన్ని నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బికేఎంయు జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ యాదవ్ ఫరూక్నగర్ మండల ఉపాధ్యక్షులు రాములు కేశంపేట మండల అధ్యక్షులు దామోదర్ రెడ్డి కొందుర్గు మండల అధ్యక్షులు కే వెంకటయ్య కొత్తూరు మండల నాయకులు షేక్ ఉస్మాన్ నాయకులు కిష్టయ్య రాజు పాల్గొన్నారు.

# రైతులకు కావలసిన యూరియాను కేంద్ర ప్రభుత్వం సరఫరా చేయాలి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ డిమాండ్**



యూరియా కోసం రైతులకు మద్దతుగా మాట్లాడుతున్న శ్రీను నాయక్

**షాద్‌నగర్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** ముందస్తుగా రాష్ట్రానికి కావలసిన యూరియా ను అంచనా వేయడంలో వ్యవసాయ శాఖ అధికారులు ప్రణాళిక లేక విఫలమైనట్టు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ విమర్శించారు. యూరియా రాష్ట్రానికి తెప్పించి రైతులకు అందించడంలో నిరక్ష్యం వహిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు, వీటి కారణంగా రైతాంగం పై తీవ్ర ప్రభావం పడి క్యూలైన్లో పడిగాపులు కాస్తున్న యూరియా దక్కని పరిస్థితి తక్షణమే సమస్యను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని దెబ్బతీయడం కోసం కేంద్ర బీజేపీ ప్రభుత్వం యూరియా పూర్తి స్థాయిలో సరఫరా చేయకుండా కుట్ర పన్నుతోందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన షాద్నగర్ పట్టణంలోని పిఎసిఎస్ సొసైటీ దగ్గర యూరియా పంపిణీ చేస్తున్న అధికారులు మరియు రైతులను అడిగి వారి సమస్యలు తెలుసుకున్నారు వెంటనే కేంద్ర ప్రభుత్వం రైతులకు కావలసిన యూరియా సరఫరాను అందించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రానికి కావలసిన యూరియా.. ఖరీఫ్ సీజన్లో లో రైతులు యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్రానికి ఖరీఫ్ కోసం లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించినప్పటికీ,ఇప్పటి కేటాయింపే తక్కువగా ఉన్న పరిస్థితి నెలకొందని రైతులను బ్లాక్ మార్కెట్కు నెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రేటు ?266 ఉన్న యూరియా బస్తా,బ్లాక్ మార్కెట్లో ?300340కి అమ్మబడుతోందని, ఇది రైతులపై మరింత భారంగా మారిందని అన్నారు. రాష్ట్రానికి రావలసిన యూరియా కేంద్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేసి రైతులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు వ్యవసాయ సీజన్ ప్రారంభంలో తగిన వర్షాలు లేకపోవడంతో రైతులు ఆరుతడి పంటలకు బదులుగా మొక్కజొన్న, జొన్న,పత్తి లాంటి ప్రత్యామ్నాయ పంటలు వేసారని, అలాంటి పంటలకు యూరియా అత్యంత కీలకమని గుర్తుచేశారు.. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు కొనసాగిస్తే రాష్ట్ర రైతులు ఐక్యంగా ఉ ద్యమించాల్సి ందేనని పిలుపునిచ్చారు.

# పింఛన్లు పెంచే దాకా పోరాటం ఆగదు..

**-నినాదాలతో మారుమ్రోగిన కలెక్టరేట్ ఆవరణ..**

**-ధర్నాకు భారీగా తరలివచ్చిన పింఛన్ లబ్దిదారులు**



జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు, పింఛన్ లబ్దిదారులు

**వికారాబాద్, సెప్టెంబర్8, ప్రభాతవార్త :** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ వారు ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్లు పెంచాలని, అప్పటి వరకు పోరాటం ఆగదని ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్ మాదిగ, ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షులు పి.ఆనంద్ మాదిగలు అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఛలో కలెక్టరేట్ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ, ఇతర అనుబంధ సంఘాల నాయకులు, ఫింఛన్ లబ్దిదారులు భారీగా తరలి వచ్చారు. కలెక్టరేట్ ఆవరణ నినాదాలతో మారుమ్రోగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,.ఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6 వేలు, ఇతర ఆసరా పెన్షన్లు 4 వేలు, తీవ్రవైకల్యం గల వికలాంగులకు 15 వేలు రూపాయలు వెంటనే పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న కొత్త పెన్షన్ దారులందరికీ దరఖాస్తు చేసుకున్న తేదీ నుండి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఏఐసిసి ఎన్నికల హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్ ప్రకటిస్తూ చట్ట సవరణ లేదా ఆర్డినెన్స్ ద్వారా నైనా అమలు చేయాలని అన్నారు. వికలాంగుల రక్షణ చట్టాన్ని మరింత పటిష్టం చేయాలని, ఎస్సీ అట్రాసిటీ ఆక్ట్ మాదిరిగా వారికి కఠినమైన సెక్షన్లను వారి సంక్షేమం కోసం తయారు చేయాలని తెలిపారు. ఎన్నికల హామీ ప్రకారం అన్ని రకాల ఆర్టీసీ బస్సులలో ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని, ఆర్టీసీలో 4 శాతం బ్యాక్‌లాగ్ ఉద్యోగాలు భర్తీ చేయాలని,ఆర్టీసీ వ్యాపార సముదాయాలలో 5 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అన్నారు. యాదగిరిగుట్ట దేవస్థానం ఆధ్వర్యంలో ఒక వైఆర్‌డి ట్రస్ట్ ఏర్పాటు చేసి అవసరమైన స్థలం, నిధులు కేటాయించి ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఐకెపి మెప్మా ఏర్పాటు చేసి స్వయం సహాయక సంఘాలలో వికలాంగులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇచ్చి ప్రోత్సహించాలని అన్నారు. ఆయా కారణాల వలన రుణాలు చెల్లించలేఖ పోయిన గ్రూపుల రుణాలు మాఫీ చేసి ఆ గ్రూపుల ు పునరుద్ధరించాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖలు సంస్థలు స్థానిక సంస్థలలో ఐదు శాతం నిధులు వికలాంగుల వివిధ సంక్షేమ అభివృ ద్ధికి ఖర్చు చేయాలని, ఆర్థిక సహకారం విషయంగా రూ.5 లక్షల నుంచి 15 లక్షల వరకు అవసరాన్ని బట్టి గ్రాంట్ రూపంలో స్వయం ఉపాధి పథకం కింద అర్హులైన వ్యక్తులకు అందించాలని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గంలో, జిల్లా, రాష్ట్ర స్థాయిలో సంబంధిత అన్ని రకాల రంగాల వ్యక్తులు సంస్థల భాగస్వామ్యంతో చట్టం అమలుపై విరివిగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, విక లాంగులకు అన్ని సంక్షేమ పథకాలలో గ్రామీణ ప్రాంతాలలో 1.50 లక్షల నుండి 6 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల నుండి 10 లక్షలకు ఆదాయపరిమితి పెట్టాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం లో వికలాంగులకు 150 పని దినాల నుండి 200 పని దినాలకు కల్పించి తేలిక ప నులు ఇవ్వాలని అన్నారు. అక్టోబర్ 11న హైదరా బాద్ మహానగరంలో జరగబోయే చేయూత పెన్షన్ దారు, వికలాం గుల పెన్షన్ దారుల మహా గర్జన కార్యక్రమం లక్షలాది మందితో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ లోపు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెన్షన్ పెంచే కార్యక్రమం తీసుకోకపోతే రానున్న పరిణామాలకు ముఖ్యమంత్రి బాధ్యత వహించాల్సి వస్తుందని ఉద్ఘాటించారు. లేనిపక్షంలో రా నున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పెన్షన్దారుల సత్తా ఏంటో చూపించాల్సి వస్తుందని హెచ్చరించారు.ధర్నా అనంతరం పలు డిమాండ్ లతో కూడిన వినతి పత్రం జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి దుడ్డు రామకృష్ణ మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు శ్యాం ప్రసాద్, చేయూత పెన్షన్ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మంజుల రెడ్డి,మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామిదాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## కీసర విద్యుత్ ఏఈపై కఠిన చర్యలు తీసుకోవాలి



కీసరలో విలేఖరులతో మాట్లాడుతున్న కాంట్రాక్టర్ మహేందర్

**కీసర,సెప్టెంబరు8,ప్రభాతవార్తః** కీసర విద్యుత్ ఏఈ మురళీక్రిష్ణపై కఠిన చర్యలు తీసుకోవాలని టిజి ఎస్పీడిసిఎల్ క్యాపిటల్ వర్క్ కాంట్రాక్టర్ మహేందర్ డిమాండ్ చేశారు.సోమవారం కీసరలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ నాన్ లోకల్ వర్కర్లకు కాంట్రాక్టర్లకు పనులు కట్టబెట్టి లోకల్ కాంట్రాక్టర్ల పొట్ట కొట్టడం జరుగుతుందని అన్నారు.నాన్ లోకల్ కాంట్రాక్టర్లు త్వరత్వరగా ఎస్టిమేట్లు వేయడం జరుగుతుందని అన్నారు.లోకల్ కాంట్రాక్టర్లకు నలభై రోజులు అవుతున్నా ఎస్టిమేట్ వేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ లోకల్ కాంట్రాక్టర్లకు ఎన్నో ఇబ్బందులకు గురిచేస్తూ కాలయాపన చేస్తున్నాడని తెలిపారు.నాన్ లోకల్ కాంట్రాక్టర్లకు అతి త్వరగా ఎస్టిమేట్ వేస్తూ కన్స్యూమర్ల దగ్గర పనులు ఇప్పిస్తూ నాన్ లోకల్ కాంట్రాక్టర్లతో ఏఈ చేతులు కలుపుతూ పనులు చేయించుకుంటున్నారని అన్నారు.లోకల్ కాంట్రాక్టర్లకు పనులు రాకుండా అడ్డుపడుతూ నిర్లక్ష్యంగా వ్యవరిస్తూ కన్స్యూమర్ల దగ్గర ఎస్టిమేట్లు ఆలస్యం చేయడం వలన లోకల్ కాంట్రాక్టర్ల విలువ తగ్గిస్తూ నాన్ లోకల్ కాంట్రాక్టర్లకు అతి త్వరగా ఎస్టిమేట్ వేసి వారికి త్వరగా బిల్లులు ఇప్పించడం జరుగుతుందని అన్నారు.కావున లోకల్ కాంట్రాక్టర్లకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ విద్యార్థులను తయారు చేయాలి.!

**గణిత ఫోరమ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం.!**



పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

**షాద్‌నగర్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ విద్యార్థులను తయారు చేయాలని సూచించారు తెలంగాణ రాష్ట్ర కోశాధికారి పాండు రంగయ్య గత నెలలో జీహెచ్ఎం.లుగా, పదోన్నతి పొందిన గణిత ఉపాధ్యాయులకు, పదవి రమణ పొందిన ఉపాధ్యాయులకు షాద్ నగర్గణిత ఫోరమ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉన్నత పాఠశాలలో పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు రామకృష్ణ, బాల ప్రసాద్, ప్రదీప్ కుమార్, గణేష్ కుమార్, జనార్ధన్ రెడ్డి,లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాబు చంద్, శ్రీశైలం, ప్రకాష్, తిరుపతి రెడ్డి, వరదా రెడ్డి, సురేందర్ రెడ్డి, రామ మహేశ్వర్, నర్సింలు, చంద్రశేఖర్, రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నందిగామలో సిసి రోడ్ల నిర్మాణ పనులు షురూ..



నందిగామలో సిసి రోడ్డు నిర్మాణంలో పాల్గొన్న నాయకులు.

**నందిగామ సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**

నందిగామ మండల కేంద్రంలోని 1 వ వార్డులో సోమవారం ఉదయం స్థానిక కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలోసీసీ రోడ్లనిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ ఏఎంసి డైరెక్టర్ చాకలి నరసింహులు, మాజీ ఎంపీటీసీలు చంద్రపాల్ రెడ్డి, కొమ్ము కృష్ణ, కుమార్ గౌడ్, కాంగ్రెస్ నేత జిల్లెల్ల బాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, డైరెక్టర్ కుందారం వెంకట్ రెడ్డి, డైరెక్టర్ మేకొండ రామస్వామి గౌడ్, నాయకులు శ్రీకాంత్ గౌడ్, బి జంగయ్య గౌడ్, లింగం, శివ గళ్ళ సతీష్, కావలి నరసింహులు, మాధవరెడ్డి, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగురాలికి సన్నబియ్యం పంపిణీ

**నందిగామ సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**



మేకగూడలో వికలాంగురాలికి రేషన్ బియ్యం ఇప్పిస్తున్న బండారి రాజు.

నందిగామ మండలం మేకగూడ గ్రామానికి చెందిన అంగ వికలాంగురాలి కి రేషన్ కార్డు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నిరుపేద కష్టాలను చూసిన యువ కాంగ్రెస్ నేత బండారి రాజు ముదిరాజ్ అధికారులతో మాట్లాడి రేషన్ కార్డ్ ఇప్పించి సన్న బియ్యం పంపిణీ చేయించారు. అభాగ్యురాలికి ఆపదలో ఆపదన్న హస్తం అందించిన బండారీ రాజును గ్రామస్తుల అభినందించారు.

## తెలంగాణ విమోచనదిన కరపత్రాల విడుదల



తెలంగాణ విమోచన దిన కరపత్రాలను విడుదల చేస్తున్న బిజెపి నేతలు

**షాద్‌నగర్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** తెలంగాణ విమోచన దినోత్సవ కరపత్రాలు, స్టిక్కర్లను ఆవిష్కరించిన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు ఆ పార్టీ శ్రేణులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కరపత్రాలు, స్టిక్కర్ల ఆవిష్కరణ జరిగిందన్నారు. 1947 లో భారత్ స్వతంత్రం సాధించినా, తెలంగాణ మాత్రం నిజాం నియంతృత్వం, రజాకార్ల అకృత్యాల కింద నలిగిపోయింది. 1948 సెప్టెంబర్ 17న ఆపరేషన్ పోలోలో నిజాం లొంగిపోవడంతో తెలంగాణకు నిజమైన విముక్తి లభించింది. ఒక ప్రాంతానికి స్వాతంత్రం వచ్చిన రోజు పండుగలా జరుపుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఛైర్మన్ ఎమ్మెల్సీ అంజి రెడ్డి, ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, ఎమ్మెల్సీ కొమరయ్య, తెలంగాణ విమోచన కమిటీ కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, గువ్వల బాలరాజు, గూడూరు నారాయణ్ రెడ్డి, దివాకర్, విక్రమ్ రెడ్డి పాల్గొన్నారు.

## ఉల్లాస్ ఆధ్వర్యంలో నవభారత్ సాక్షరతా కార్యక్రమం



**చౌడాపూర్ సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**

ఉల్లాస్ ఆధ్వర్యాన మండల స్థాయిలో నవభారత్ సాక్షరతా కార్యక్రమంలో భాగంగా చౌడపూర్ మండలంలోని మండల విద్యాధికారి రామచందర్ అధ్యక్షతన శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.. సెప్టెంబర్ 8వ తేదీ అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా సరస్వతిదేవి విగ్రహానికి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... నూతన జాతీయ విద్యా విధానం 2020 ప్రకారం వయోజన విద్య అనేది జీవితకాల అభ్యసనాన్ని సూచిస్తుందని తెలిపారు.. 15 సంవత్సరాల పైబడిన ప్రతి వయోజనుడు అక్షరాస్యత సాధించే దిశగా ముందడుగులు వేయాలని పేర్కొన్నారు.. కార్యక్రమంలో వెన్నెముకగా నిలిచే వాలంటరీ టీచర్లు సేవా భావంతో ముందుకు వచ్చి పనిచేయాలని పిలుపునిచ్చారు.. ఈ ఉల్లాస్ కార్యక్రమానికి ముఖ్యమైన పాత్ర వాలంటరీ టీచర్లదేనని, అభ్యాసకులను దృష్టిలో పెట్టుకొని వారికి సరైన విద్యను అందించాలని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో చౌడపూర్ ప్రధాన ఉపాధ్యాయులు రామకృష్ణ ,ఆర్.పి.లు కృష్ణ, గంగాపురి, సి.సి లు, వి.ఆర్.పిలు,వి.ఓ.ఏ.లూ పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు రూపుదిద్దేది ఉపాధ్యాయులే

**- గురువులకు పాదాభివందనం, సన్మానం**

**కొత్తూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు లేకపోతే జ్ఞానం అనే వెలుగు మన జీవితాల్లో చేరేది కాదు మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి. సోమవారం ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా కొత్తూరు మండల పరిధిలోని కోడిచర్ల, కజిగూడ తండా, కోడిచర్ల తండా లో గురువులను సన్మానించి పాదాభివందనం చేసి ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవాని జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమానికి ఎంఈఓ అంగూర్ నాయక్ పాల్గొన్నారు. వీరికి స్థానిక మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి ఘనంగా సన్మానించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత మాజీ రాష్ట్రపతి, గొప్ప తత్వవేత్త, పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన ఆదర్శప్రాయుడైన విద్యావేత్త అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జ్ఞాపకార్థం ఆయన పుట్టిన రోజు సెప్టెంబర్ 5 న జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటామని అన్నారు. మన జీవితంలో తల్లిదండ్రుల తర్వాత ముఖ్యమైన స్థానం ఉపాధ్యాయులదే, వారు మనకు చదువుతో పాటు మంచి విలువలు కూడా నేర్పిస్తారని ఉపాధ్యాయులు లేకపోతే జ్ఞానం అనే వెలుగు మన జీవితాల్లో చేరేది కాదని, వారు చూపే మార్గమే మన విజయానికి పునాది అవుతుందని తెలిపారు. కొత్తూరు లీనివీ అగుర్ నాయక్ మాట్లాడుతు, కాంపౌండర్ నుండి కలెక్టర్ వరకు, సామాన్య ప్రజల నుండి రాజకీయ నాయకుల వరకు గల్లీ రాజకీయ నాయకుల నుండి ఢిల్లీని ఏలే ప్రధాన మంత్రి వరకు చేతిలెత్తి మొక్కేది కేవలం ఇద్దరికే ఒకరు మనల్ని సృష్టించిన భగవంతుడికి, ఇంకొకరు ఉపాధ్యాయులు, ఎందుకంటే భగవంతుడికి పాపం తెలియదు, ఉపాధ్యాయులకు కల్మషం ఉండదని, కాబట్టి సమాజంలో మంచి పౌరుగులగా ఎదగాలన్నా,తీర్చిదిద్దాలన్నా అది కేవలం ఎదగాలంటే నిష్ణాతులైన గొప్ప ఉపాధ్యాయుల చేతిలోనే అనేది జగమెరిగిన సత్యం అని వివరించారు. ఈ కార్యక్రమంలో కోడిచర్ల తండా హెడమాస్టర్ సువాసిని, శ్రీలత, యశోద, లక్ష్మి, కాజిగూడ తండా కృష్ణ, కోడిచర్ల నాగమణి టీచర్, కోడిచర్ల తండా మాజీ సర్పంచ్ సంతోష్ నాయక్, మాజీ వార్డు సభ్యులు బిచ్యానాయక్, మాజీ డిప్యూటీ సర్పంచ్ యాదయ్య, పాత్లావత్ శంకర్ నాయక్, విష్ణు నాయక్, దేవేందర్ నాయక్ నాయక్, బాసు నాయక్, రామునాయుక్, మోహన్ నాయక్, రవి నాయక్, జయరాం నాయక్, రఘు నాయక్, మాజీ డిప్యూటీ సర్పంచ్ అమృత మోహన్ నాయక్, లచ్య నాయక్, పోరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.